

# మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ.

## సొసైటీ నూతన పర్సన్ వెంకన్న.

ఖానాపురం, జులై 8 (వుదయం ప్రతినిధి):మండలంలోని మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మేకల సత్యనారాయణ ఇటీవలె మృతి మృతిచెందగా మృతుని చిత్రపటానికి సొసైటీ పర్సన్ శివరాత్రి వెంకన్న పూలమాల వేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి మృతిని కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ చేసినట్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె కమాలుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి మేకల వరదయ్య, మాజీ సర్పంచ్ భూక్య నరసింహ, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ బొంత శ్రీను, వార్డు సభ్యుడు ఆబోతు రవికుమార్, నాయకులు ఎస్కే జానీ, యాకుబ్ పాషా, మహబూబ్ పాషా, కరీం పాషా, మంచే అశోక్, ఓర్సు సంపత్, పోలు శ్రీను, వల్లెపు సాయిలు, సాహెబ్ హుస్సేన్, వల్లెపు కృష్ణ, బోదాసు ఉపేందర్, భూక్య నాగేష్, వల్లెపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


# మృతుని బంధువులను ఓదార్చిన మాజీ జడ్పీటీసీ సభ్యులు మేడిశెట్టి రాములు



పర్వతగిరి, జులై 8 ( వుదయం ప్రతినిధి )పర్వతగిరి మండల గ్రామస్తులుఎంజీఎంమార్చురీలోబుధవారంరోజున ఇటీవల సంగెం మండలం ఆశాలపల్లిస మీపంలోచెట్టు విరిగి పడి మృతిచెందిన వర్ధన్నపేట జోనల్ ట్రస్మా అధ్యక్షులు ఎర్రబెల్లి హరికుమార్ భౌతిక కాయం సందర్శనకు మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు మార్చురీకి వెళ్లారు.అనతికాలంలోనే హరికుమార్ మంచి పేరు తెచ్చారని రాములు అన్నారు. మార్చురీ లో మృతుని బంధువులను ఆయన ఓదార్చారు. ఆయన వెంట ప్యాక్స్ వైస్ చైర్మన్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇడుపులపాయలో ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు..

## కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించిన వైఎస్ షర్మిల -- కార్యక్రమంలో పాల్గొన్న పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్..



పరకాల జులై 8 (వుదయం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లా ఈడూపులపాయ లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వై . స్ . రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుమార్తె వై . స్ . షర్మిల స్వగృహంలో కేక్ కట్ చేసి, అనంతరం వైఎస్సార్ స్మృతి వనంలో పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తండ్రితో గడిపిన మధుర జ్ఞాపకాలను ఆమె గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ పాల్గొని కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కటింగ్‌లో పాల్గొన్నారు. అనంతరం వైఎస్ షర్మిలతో కలిసి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ గృహాలు, వృద్ధాప్య, వికలాంగ, వితంతు పెన్షన్లు, రైతు రుణమాఫీ, సబ్సిడీపై విత్తనాలు--ఎరువుల పంపిణీ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయని కొనియాడారు. పేదలు, రైతులు, విద్యార్థుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేసిన మహానేతగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయులని పేర్కొన్నారు.

# బదిలీ పై వెళ్లిన సబ్ పోస్ట్మాస్టర్ కు సన్మానం చేసిన పర్వతగిరి బ్రాంచ్ పోస్ట్మాస్టర్ లు



పర్వతగిరి, జులై 8 ( వుదయం ప్రతినిధి )పర్వతగిరి సబ్ పోస్ట్మాస్టర్ కరుణాకర్ బదిలీ పై వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీసు కు బదిలీ పై వెళుతున్నారు.బుధవారం పర్వతగిరి బ్రాంచ్ పోస్ట్మాస్టర్ లు సన్మానం చెయ్యడం జరిగినది అలాగే కొత్తగా జాయిన్ అయిన సందర్భంగా పృథ్వీ లకు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బూర్గుమల్ల బ్రాంచ్ పోస్ట్మాస్టర్ భగీరథ రెడ్డి కల్నెడ బ్రాంచ్ పోస్ట్మాస్టర్ రాజు వడ్లకొండ బ్రాంచ్ పోస్ట్మాస్టర్ రాజు కొంకపాక బ్రాంచ్ పోస్ట్మాస్టర్ నసీరుద్దీన్ అనంత రావు ప్రవీణ్ రాజు అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లపై ప్రోక్లెయిన్

**-స్వలాభం కోసం 60 చెట్లు నరికివేత..!**
**- అనుమతి లేదంటున్న అధికారులు**
**-చెట్లను నరికిన వ్యక్తులపై చర్యలు శూన్యం**
**- అయ్యప్ప ఆలయ ఆవరణలో పచ్చదనానికి భారీ నష్టం.**



వేములవాడ, జూలై 08 టవుదయం ప్రతినిధిప్రధాన రోడ్డు ప్రక్కన గల చెట్లు నరికివేతకు గురవుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.సొంత స్థలాల్లో పెరిగిన చెట్లను తొలగించడానికి అనుమతుల పేరుతో ఇబ్బందులకు గురి చేసే అధికారులు..ఎంతో ప్రజాధనం వెచ్చించి పెంచిన చెట్లను ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టం వచ్చినట్టు నరికేస్తున్నా కనీసం చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రహదారికి పక్కన గల విలువైన చెట్లు ప్రోక్లైన్ వేటుకు గురవుతున్నాయి.పర్యావరణాన్ని కాపాడుకోవడంతో పాటు పచ్చదనాన్ని పెంచేందుకు ప్రభుత్వం ఓ వైపు మొక్కలు నాటుతుంటే మరోవైపు కొందరు వ్యక్తులు రోడ్డు పక్క ఏపుగా పెరిగిన పచ్చని చెట్లను నరికేస్తున్నారు.ఇష్టారాజ్యంగా చెట్లు నరికేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.దీనిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి వన మహోత్సవం పేరుతో మొక్కలు నాటిస్తోంది. "చెట్లు ప్రగతికి మెట్లు", "ఒక్క మొక్క.. లక్ష ప్రాణాలకు ఆధారం" అంటూ



ప్రజల్లో అవగాహన కల్పిస్తోంది. మరోవైపు వేములవాడ పట్టణ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న అయ్యప్ప ఆలయ ఆవరణలో దశాబ్దాలుగా పెరిగిన దాదాపు 60కు పైగా పచ్చని చెట్లు ప్రోక్లెయిన్‌తో నేలమట్టం కావడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ఈ ఘటనలో అసలు ప్రశ్నలు మాత్రం ఇప్పటికీ సమాధానం లేకుండానే ఉన్నాయి.చెట్లను నరికింది ఎవరు, ఎవరి కోసం,ఎవరి అనుమతితో, లేక అసలు ఎలాంటి అనుమతులు లేకుండానే ఈ వ్యవహారం జరిగిందా అనే ప్రశ్నలకు సంబంధిత శాఖల వద్ద స్పష్టమైన సమాధానం లేకపోవడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది.

**అనుమతి లేదంటున్న శాఖలు.. మరి నరికింది ఎవరు..?**

ఈ ఘటనపై సెస్, మున్సిపల్, ఆర్ అండ్ బి అధికారులను వివరణ కోరగా చెట్ల తొలగింపునకు మా శాఖ నుంచి ఎలాంటి అనుమతి ఇవ్వలేదు. తక్షణమే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు తెలిపారు.ఒకవేళ సంబంధిత శాఖల అనుమతులు లేకపోతే, పట్టపగలు ప్రోక్లెయిన్‌తో అంత భారీ స్థాయిలో చెట్లను నరికివేయడానికి బాధ్యులకు అంత ధైర్యం ఎలా వచ్చింది? అనేది స్థానికుల ప్రశ్న.

**మెయిన్ రోడ్డుపై చెట్ల ఊచకోత.. అధికారుల కళ్లు మూసుకుపోయాయా?**

ఈ చెట్లు అడవిలో లేవు... జనసంచారం లేని ప్రాంతంలో లేవు... పట్టణంలోని ప్రధాన రహదారి పక్కనే ఉన్నాయి. నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే ప్రాంతంలో భారీ యంత్రాలతో చెట్లను నరికివేసినా సంబంధిత శాఖలకు తెలియకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.స్థానికులు నరికి వేసిన మరుసటి రోజు అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ, వారం రోజులు గడిచినా చెట్లను నరికిన వారు ఎవరో గుర్తించలేకపోవడం అధికార యంత్రాంగం పనితీరుపై తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.

బాధ్యులను గుర్తించేందుకు నిజంగా ప్రయత్నాలు జరుగుతున్నాయా,లేక ఈ ఘటనను కాలగర్భంలో కలిపే ప్రయత్నమా.. అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఎవరి స్వలాభం కోసం..?**

దశాబ్దాలుగా పెరిగిన చెట్లు ఒక్కరోజులో ప్రోక్లెయిన్‌తో తొలగిపోవడం వెనుక ప్రజాప్రయోజనం ఉందా,లేక ఎవరి వ్యక్తిగత ప్రయోజనాలు దాగి ఉన్నాయా, అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సంబంధిత శాఖల అనుమతులు లేకుండా ఇంత పెద్ద ఎత్తున చెట్లను తొలగించడం వెనుక అసలు కారణమేంటో తేలాల్సి ఉంది.

**పర్యావరణానికి తీరని నష్టం..**

దశాబ్దాలుగా పెరిగిన చెట్లు కేవలం పచ్చదనానికే కాదు.. భూగర్భ జలాల సంరక్షణకు, పక్షులకు ఆవాసంగా, కాలుష్య నియంత్రణకు, ఉష్ణోగ్రత తగ్గించడానికి కీలకంగా ఉపయోగపడుతున్నాయి.అలాంటి చెట్లను ఒక్కసారిగా తొలగించడంతో ఆ ప్రాంతంలో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**చట్టం ఏమంటోంది..?**

పట్టణ ప్రాంతాల్లో చెట్ల తొలగింపునకు సంబంధిత శాఖల అనుమతులు తప్పనిసరి. చెట్లను నరికివేయడానికి ముందు నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకోవడంతో పాటు అవసరమైతే ప్రత్యామ్నాయంగా మొక్కలు నాటే చర్యలు కూడా చేపట్టాల్సి ఉంటుంది.నిబంధనలకు విరుద్ధంగా చెట్లను తొలగిస్తే సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంది.ఈ ఘటనలో అసలు బాధ్యులు ఎవరు,ఎవరి ఆదేశాలతో చెట్లను నరికారు,
ఏ శాఖ అనుమతి ఇచ్చింది,
అనుమతి లేకపోతే ఎందుకు చర్యలు లేవు,వారం రోజులు గడిచినా నిందితులను ఎందుకు గుర్తించలేకపోయారు.ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది.ప్రభుత్వం వన మహోత్సవం పేరుతో పచ్చదనాన్ని పెంచేందుకు కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న సమయంలో, పట్టణ ప్రధాన రహదారి గుండె ఇంత పెద్ద ఎత్తున చెట్ల నరికివేత పలువురు చెట్లు నరికి వేస్తూ ప్రభుత్వా అధికారుల లక్ష్యాలను నీరుగారుస్తున్నారు.చెట్లు నరికివేత పై ఇప్పటికీ స్పష్టత లేకపోవడం,అధికారులు మాత్రం తమకేం పట్టనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.దీనిపై పట్టణంలోని ఉన్నతాధికారులు స్పందించి ప్రజాధనంతో ప్రజల అవసరాల కోసం నాటిన చెట్లను సంరక్షించిన బాధ్యత అధికారులపై ఉంటుందని సూచిస్తూ చెట్లను నరికి వేయకుండా చూడాలని కఠిన తరమైన ఆదేశాలు తయారు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నందునా సమగ్ర విచారణ జరిపి బాధ్యులను గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకుంటేనే పర్యావరణ పరిరక్షణపై ప్రభుత్వ చిత్తశుద్ధి నిరూపితమవుతుందని స్థానికులు,పర్యావరణ ప్రేమికులు అభిప్రాయపడుతున్నారు.

# రాయపర్తి మండలంలో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జూలై 7 (వుదయం ప్రతినిధి):భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్--Special Intensive Revision) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం రాయపర్తి మండలంలోని కొత్తూరు గ్రామంలో క్షేత్రస్థాయిలో



పర్యటించి ఓటరు జాబితా సవరణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంటింటి సర్వే నిర్వహణ, ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, ఓటర్ల వివరాల నమోదు, ధ్రువీకరణ ప్రక్రియ, అర్హులైన కొత్త ఓటర్ల గుర్తింపు, బీఎల్‌వోలు చేపడుతున్న విధుల నిర్వహణను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించి అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం కి గ్రామ సర్పంచ్ కందికట్ల స్వప్న సంతోష్ అధ్యక్షత వహిస్తున్న సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ,ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకత, నిష్పాక్షికతతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లు, ఫిర్యాదులకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అనర్హుల పేర్ల తొలగింపు కూడా నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని తెలిపారు. ప్రజలకు ఎస్ఐఆర్ కార్యక్రమంపై విస్తృత అవగాహన కల్పిస్తూ ఇంటింటి సర్వేను వేగవంతంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని బూత్ స్థాయి అధికారులకు సూచించారు.ఈ పరిశీలనలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా అదనపు కలెక్టర్ వై వి గణేష్ ,జిల్లా పంచాయతీ అధికారి కల్పన, సీఈవో రామ్‌రెడ్డి, తహసీల్దార్ ఎం శ్రీనివాస్, ఎంపీడీవో పాక శ్రీనివాసులు, సంబంధిత శాఖల అధికారులు, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగల్లు లో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన తహసీల్దార్ టీ. వెంకటస్వామి




పర్వతగిరి , జూలై 8 ( వుదయం ప్రతినిధి )భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం మంగళవారం పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామంలో పరిశీలించారు.245 వ పోలింగ్ కేంద్రం పరిధిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటింటి సర్వే, ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, ఓటరు వివరాల నమోదు, ధ్రువీకరణ ప్రక్రియను పరిశీలించి, బీఎల్‌వోలు నిర్వహిస్తున్న పనితీరుపై ఆరా తీశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, నిష్పాక్షికంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత బిఎల్ఓ లకు తహసీల్దార్ సూచించారు. అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి, ఓటరు జాబితా శుద్ధి ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ ఇంటింటి సర్వేను సమర్థవంతంగా పూర్తి చేయాలని బీఎల్‌వోలకు సూచించారు.

ఈ కార్యక్రమంలో బిఎల్ఓ లు , గ్రామపంచాయతి ఆఫీసర్ ,గ్రామపంచాయతీ కార్యదర్శి, వివిధ పార్టీల కు సంబందించిన బిఎల్ఓ అభ్యర్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం..

## స్వయం సహాయక సంఘాలకు శాశ్వత వేదిక.. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి...

రాయపర్తి, జూలై 8 (వుదయం ప్రతినిధి): మహిళల అభివృద్ధి, స్వయం సహాయక సంఘాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా రాయపర్తి మండలం కేశవాపురం, కోలనపల్లి, కొండూరు, కాట్రపల్లి, కిష్టాపురం, కొత్తూరు, బంధనపల్లి, రాయపర్తి గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సమైక్య భవనానికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం కొత్తూరు గ్రామంలో ఆయుష్ ఆయుర్వేదిక ఉపకేంద్రాన్ని ప్రారంభం, మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో షాదీ ముబారక్ చెక్కులను సర్పంచ్లతో కలిసి ఎమ్మెల్యే పంపించేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ



మహిళలకు శాశ్వత సమావేశ వేదిక కల్పించాలనే లక్ష్యంతో మహిళా సమైక్య భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ భవనం ద్వారా స్వయం సహాయక సంఘాల సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు, శిక్షణా శిబిరాలు, వివిధ సంక్షేమ కార్యక్రమాలను ఒకే వేదికపై నిర్వహించే అవకాశం కలుగుతుందని చెప్పారు.మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం ద్వారానే కుటుంబాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళల సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వారికి అవసరమైన మౌలిక వసతులు, స్వయం ఉపాధి అవకాశాలు, సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ సిరికొండ కృష్ణ రెడ్డి, బిల్లా సుధీర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సురేందర్ రావు, సమ్మాయ నాయక్, తహసిల్దార్ ఎం శ్రీనివాస్ , ఎంపీడీవో పాక శ్రీనివాసులు , సర్పంచ్ లు గుజ్జ సుధాకర్, వంగాల ఎల్లమ్మ యాకయ్య, రాయిని యాకన్న, రాపాక పద్మ బ్రహ్మాచారి, రంగారెడ్డి, కందికట్ల స్వప్న సంతోష్ , భూక్య ఆక్రి రాంజీ నాయక్, గారే సంహేద్ర బిక్షపతి, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన బీ.ఆర్.ఎస్ మండల నాయకులు

పర్వతగిరి, జులై 8 ( వుదయం ప్రతినిధి ) పర్వతగిరి మండలం కొంకపాక గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి సుధాకర్ శైలజ తల్లి మదాసి ఉప్పలమ్మ ఇటీవల మృతి చెందగా పరమర్శించి, అనంతరం కల్లెడ గ్రామానికి చెందిన దాసరి రవీందర్ బుధవారం మృతి చెందగా సొసైటీ చైర్మన్ యం.మనోజ్ గౌడ్, బీ. ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, ఏయంసీ మాజీ డైరెక్టర్ బోయినపల్లి యుగేందర్ రావు,
పరమర్శించి వీరి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం తెలియపరిచినారు.ఈ పరామర్శించిన వారిలో మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు మాజీ మండల అధ్యక్షులు రంగు కుమార్,కొంకపాక సర్పంచ్ రాయబారపు రమాదేవి - మాజీ ఎంపీటీసీ కరిమిళ్ళ మోహన్ రావు మండల నాయకులు జెంగిలి బాబు బొట్ల మధు, దొమ్మటి రాజు,కొప్పు రాజు,చిన్నపాక శ్రీకాంత్, యాసరపు సురేష్ తదితరులు ఉన్నారు.



# 14వ వార్డులో రోడ్డు విస్తరణ పనులు.. స్థానికుల హర్షం

పరకాల జులై 8 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలోని 14వ వార్డులో దశాబ్దాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్న ఇరుకు రోడ్ల సమస్యకు పరిష్కారం లభించింది. వార్డు కౌన్సిలర్ కొక్కిరాల దీప్తి రాకేష్ రావు చొరవతో రోడ్డు విస్తరణతో పాటు సీసీ రోడ్డు నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. అలాగే ఇనుప విద్యుత్ స్తంభాల స్థానంలో సిమెంట్ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. రోడ్డు విస్తరణతో వాహనదారులు, పాదచారులకు మెరుగైన రవాణా సౌకర్యం కలగడంతో పాటు ప్రమాదాల నివారణకు దోహదపడుతుందని స్థానికులు పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న



సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్ దీప్తి రాకేష్ రావుకు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తూ, అభివృద్ధి పనులపై ఆమె చూపుతున్న చొరవను అభినందించారు.



## రేషన్ బియ్యం కోసం ప్రజల అవస్థలు

**నారాయణఖేడ్: జులై 09(వుదయం)**

నారాయణఖేడ్ మండలం పిప్రి గ్రామంలో గత 9 రోజులుగా రేషన్ బియ్యం పంపిణీ లేకపోవడంతో కార్డుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలు రేషన్ బియ్యంపైనే ఆధారపడి జీవిస్తున్నాయి. నెల మొదటి వారంలోనే బియ్యం రావాల్సి ఉండగా, ఇప్పటివరకు సరఫరా కాలేదు. "రోజూ దుకాణం చుట్టూ తిరుగుతున్నా, బియ్యం రాలేదని చెబుతున్నారు. ఇంట్లో పిల్లలకు తినడానికి కూడా ఇబ్బంది అవుతుంది" అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ డీలర్ ను అడిగితే "స్టాక్ రాలేదు, పైనుండి సమాచారం లేదు" అని చెబుతున్నారని స్థానికులు చెబుతున్నారు. వెంటనే స్పందించి పిప్రి గ్రామానికి రేషన్ బియ్యం సరఫరా చేయాలని, పేద ఆకలి తీర్చాలని గ్రామస్తులు జిల్లా అధికారులను కోరుతున్నారు.

# డబ్లింగ్ పనులకు 'ఢిల్లీ' నజర్.. భూసేకరణకు కలెక్టర్ 'ఆర్డర్'!

- **నత్తనడక వద్దు.. యుద్ధప్రాతిపదికన సాగాలి**
- **104 ఎకరాల సేకరణ తుది దశకు.. త్వరలో రైల్వేకు అప్పగింత**
- **ఉన్నతాధికారుల వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రిజ్వాన్ బాషా**

**గద్వాల జులై 8 (వుదయం బ్యూరో)**

మహబూబ్‌నగర్-డోన్ రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టును వీలైనంత వేగంగా పట్టాలెక్కించేందుకు జిల్లా యంత్రాంగం కసరత్తు ముమ్మరం చేసింది. భూసేకరణలో మిగిలిన ప్రక్రియలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా పూర్తి చేసి, అవార్డు జారీ అనంతరం భూములను తక్షణమే రైల్వే శాఖకు హ్యాండోవర్ చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ ఇరిగేషన్, రైల్వే ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై బుధవారం ఢిల్లీ నుంచి ఉన్నతాధికారులు నిర్వహించిన హైలెవెల్ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర సీఎస్ సంజయ్ జాజుతో పాటు గద్వాల నుంచి కలెక్టర్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా పరిధిలో రైల్వే డబ్లింగ్ కోసం సేకరించాల్సిన 104 ఎకరాల భూమి ప్రక్రియ ముగింపు దశకు వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి కావడానికి అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, నిర్లక్ష్యాన్ని వీడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.





## సిద్దిపేట నూతన హౌసింగ్ పీడీగా భగవంతు రావు బాధ్యతల స్వీకరణ

- **కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వైనం**

**సిద్దిపేట, వుదయం బ్యూరో:**

సిద్దిపేట జిల్లా నూతన గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ)గా సి.హెచ్. భగవంతు రావు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఐ డి ఓ సి లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ కె. హైమావతిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి, మొక్కను అందజేశారు. ఇక్కడ ఇదివరకు ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేసిన శ్రీనివాస్ పదవీ విరమణ పొందడంతో.. ఆదిలాబాద్ జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీగా పనిచేస్తున్న భగవంతు రావు బదిలీపై సిద్దిపేటకు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. హైమావతి నూతన పీడీకి పలు సూచనలు చేశారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక, పరిపాలనా సహాయాన్ని అందిస్తూ, ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిలో సిద్దిపేట జిల్లా రాష్ట్రంలోనే మొదటి వరుసలో నిలిచేలా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ నూతన హౌసింగ్ పీడీకి స్పష్టం చేశారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించగా, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి జిల్లాను రాష్ట్రంలోనే ముందుంచుతానని నూతన పీడీ భగవంతు రావు ధీమా వ్యక్తం చేశారు.

# పార్టీకి చేసిన సేవలను గుర్తించాలి

- **శివ్వంపేట మండల ఎస్టి సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్ విజ్ఞప్తి**

**వుదయం న్యూస్**
**శివ్వంపేట జులై 8.....**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీలో తాను కార్యకర్తగా చేరి అనేక సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధి కోసం శ్రమిస్తున్నానని .తాను పార్టీకి చేసిన సేవలు గుర్తించి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ అధ్యక్ష పదవి ఇవ్వాలని శివ్వంపేట మండలం ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తాను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి లకు. ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన కోరారు. మండల పరిధిలోని బిఖ్యాతాండకు చెందిన తిరుపతి రాథోడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా 2014 నుండి 2017 వరకు కొనసాగిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం తాను శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ అధ్యక్షులుగా కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో తనకు మంచి గుర్తింపు ఉందని ఈ విషయాన్ని పార్టీ అధిష్టాన వర్గం గుర్తించి. నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్ష పదవి ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏ కార్యక్రమం నిర్వహించిన తాను అందుబాటులో ఉండి విజయవంతం కోసం శ్రమిస్తున్న విషయాన్ని తిరుపతి రాథోడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వివరించారు.





## క్రిమినల్ చట్టాల అమలుపై జిల్లా సీఐ ఎస్ఐలకు ఐ క్యూఆర్ టెస్టులు

**నారాయణపేట టౌన్, జూలై 8(వుదయం ప్రతినిధి):**

నారాయణపేట జిల్లా పోలీసు శాఖలో కొత్త క్రిమినల్ చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియమం అమలులో భాగంగా జిల్లా పోలీసు అధికారుల నైపుణ్యాన్ని మరింత పెంపొందించేందుకు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు డీఎస్పీలు మహేష్, లింగయ్య ల ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోని సీఐలు, ఎస్ఐలకు ప్రత్యేక ఐక్యూ ఆర్ టెస్ట్ నిర్వహించారు .ఈ పరీక్షలో నూతన క్రిమినల్ చట్టాలకు సంబంధించిన ఫీల్డ్ ఆపరేషన్స్, దైనందిన పోలీసు విధులు, కేసుల దర్యాప్తు, చట్టాల అమలు, నేరాల నమోదు, ప్రజా శాంతిభద్రతల పరిరక్షణ వంటి అంశాలపై ప్రశ్నలు ఇవ్వడం జరిగింది. అధికారులు చట్టాలపై తమ అవగాహనను పరీక్షించుకునేలా రూపొందించిన ఈ పరీక్ష ద్వారా వారి నైపుణ్యాన్ని అంచనా వేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నూతన క్రిమినల్ చట్టాల అమలులో ప్రతి పోలీసు అధికారి పూర్తి అవగాహనతో విధులు నిర్వర్తించాలని, చట్టాలపై నిరంతరం అధ్యయనం చేయాలని సూచించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, న్యాయబద్ధమైన సేవలు అందించడంలో కొత్త చట్టాలపై పట్టు ఎంతో అవసరమని తెలిపారు.అలాగే జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు అధికారులు కొత్త చట్టాలకు సంబంధించిన అంశాలను నిరంతరం అధ్యయనం చేస్తూ, ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించేలా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, పరీక్షలు, సమీక్షలు కొనసాగుతాయని ఎస్పీ తెలిపారు. కొత్త చట్టాల సమర్థవంతమైన అమలు ద్వారా ప్రజల్లో పోలీసులపై మరింత విశ్వాసం పెంపొందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

# సీఎం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పర్యవేక్షించిన కలెక్టర్

**నారాయణపేట జూలై 8**
**(వుదయం ప్రతినిధి)**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎన్.శ్రీధర్ బుధవారం కొడంగల్ నియోజకవర్గం, నారాయణపేట జిల్లాలోని కోస్గి పట్టణంలో పర్యటించి ఇక్కడ కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. కోస్గి పర్యటనకు వచ్చిన సీఎం ప్రధాన కార్యదర్శి ఎన్ శ్రీధర్ కు కోస్గి మున్సిపాలిటీ వద్ద జిల్లా కలెక్టర్ ప్రియాంక పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఆయన కోస్గి పట్టణంలో కొనసాగుతున్న ప్రధాన రహదారి విస్తరణ పనులు, అరబిందో ఫార్మా ఫౌండేషన్ సహకారంతో నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనం, సైన్స్ మ్యూజియం, అమృత్ పథకం కింద నిర్మిస్తున్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ పనులను పరిశీలించారు. అరబిందో ఫార్మా ఫౌండేషన్ ద్వారా నిర్మించిన పాఠశాల భవనం చుట్టూ ప్రహరీని నిర్మించి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటాలని అధికారులకు సూచించారు. సైన్స్ మ్యూజియం నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తవుతాయని, మ్యూజియంలో ఏర్పాటు చేసే పరికరాలు, తదితర వాటి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ లోని బిర్లా మ్యూజియం నుంచి అత్యాధునిక సైన్స్ పరికరాలు, ప్రదర్శన వస్తువులను ఇక్కడి మ్యూజియంలో ఏర్పాటు చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని సంబంధిత అధికారులు సీఎం ప్రధాన కార్యదర్శి ఎన్ శ్రీధర్ కు వివరించారు. అమృత్ పథకం లో భాగంగా చేపట్టిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య శాఖ ఈ ఎన్ సీ భాస్కర్ రెడ్డి,ఎస్.ఈలు వెంకటేశ్వర్లు, చిన్నారావు, ఈ ఈ విజయ భాస్కర్ రెడ్డి, ఆర్ అండ్ బీ అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, కోస్గి మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఏ ఈ జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.



## బీజేపీ కార్యవర్గం మరికొందరికి పదవులు

**నారాయణపేట టౌన్ జూలై 8(వుదయం ప్రతినిధి)**

బిజెపి సంస్థాగత నిర్మాణం పార్టీ పటిష్టతలో భాగంగా నారాయణపేట పట్టణ బిజెపి కమిటీలో అదనంగా చురుకైన పార్టీ నాయకులకు కీలక బాధ్యతలు అప్పగిస్తూ మరికొందరికి బాధ్యతలు అపగించారు.అందులో భాగంగా పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా బాబు మేస్త్రి, ఉషన్న యాదవ్,కార్యదర్శులుగా బాపునగర్ హనుమంతు, భీమ్ రాజ్ లను కార్యవర్గ సభ్యులుగా శ్రీకాంత్,కందికొండ రమేష్, పీర్లబాయి రవి, డీలర్ లక్ష్మణ్,ఈ.గిరి లను నియమించడం జరిగిందనీపట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్ తెలిపారు.ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ పార్టీ నాయకులు కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోవు రోజుల్లో తెలంగాణలో పార్టీని అధికారంలోకి తెచ్చే దిశగా అందరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క సత్యానారాయణ పాల్గొన్నారు.





# పేదల భూములకు పట్టాలెప్పుడు?

- **సాగుదారులకు తక్షణమే పాస్‌బుక్కులు ఇవ్వాలి**
- **భూమిలేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఐదెకరాలు కేటాయించాలి**
- **మంత్రి పొంగులేటికి వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఘాటు వినతి**

**గద్వాల, జూలై 08 (వుదయం బ్యూరో)**

తరతరాలుగా భూమినే నమ్ముకుని, రెక్కలు ముక్కలు చేసుకుంటూ సాగు చేస్తున్న పేద రైతులకు హక్కులు దక్కేదెప్పుడు? దశాబ్దాలుగా స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములకు పట్టాలెప్పుడు ఇస్తారు?" అని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసింది. బుధవారం జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యటించిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి యూనియన్ ప్రతినిధులు ఒక సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ వేదికగా మంత్రిని కలసిన ప్రతినిధి బృందం, క్షేత్రస్థాయిలో పేదలు, సాగుదారులు ఎదుర్కొంటున్న భూ సమస్యల తీవ్రతను ఆయన దృష్టికి తీసుకెళ్లింది.

**కూలీల బతుకుల్లో చీకట్లు.. మారాలి నైజం!**

ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. నరసింహులు, ఇటిక్యాల మండల కార్యదర్శి ఎం. వినోద్ మాట్లాడు తూ.. గద్వాల జిల్లాలో భూమిలేని నిరుపేదలు, తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాల ఆర్థిక స్థితిగతులు అత్యంత దయనీయంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది మంది వ్యవసాయ కూలీలు కేవలం రోజువారీ రెక్కల కష్టంపైనే ఆధారపడి, శాశ్వత జీవనోపాధి లేక దుర్భర పరిస్థితులను అనుభవిస్తున్నారని వివరించారు. వీరందరికీ ప్రభుత్వ మిగులు భూములను కేటాయించడం ద్వారానే సామాజిక, ఆర్థిక భద్రత చేకూరుతుందని వారు స్పష్టం చేశారు.

**సాదాబైనామా.. కౌలు రైతులపై వివక్ష వద్దు**

గ్రామీణ ప్రాంతాల్లో సాదాబైనామా (తెల్ల కాగితాల) ద్వారా జరిగిన భూ క్రయవిక్రయాల చిక్కుముడులను విప్పి, చిన్న, సన్నకారు రైతులకు పూర్తి స్థాయి హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అలాగే, వ్యవసాయ రంగానికి వెన్నెముకగా నిలుస్తూ, కంటికి నదుమ పంటను కాపాడుతున్న కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి గుర్తింపు లేకపోవడం శోచనీయమన్నారు. వారికి వెంటనే గుర్తింపు కార్డులు అందజేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

**ప్రభుత్వం ముందుంచిన 'కీలక' డిమాండ్లు:**

సాగుదారులకే సర్వహక్కులు: దశాబ్దాలుగా ప్రభుత్వ భూములను నమ్ముకుని సాగు చేసుకుంటున్న పేద రైతులకు తక్షణమే రిజిస్ట్రేషన్ పూర్తి చేసి, పట్టాదారు పాస్‌బుక్కులు మంజూరు చేయాలి.

ఐదెకరాల భూ పంపిణీ: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి భూమిలేని నిరుపేద కుటుంబానికి జీవనోపాధి కోసం 5 ఎకరాల సాగుభూమిని కేటాయించాలి

సాదాబైనామా క్రమబద్ధీకరణ: క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, సాదాబైనామా భూముల సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి పాస్‌బుక్కులు అందజేయాలి.కౌలు రైతులకు సంక్షేమ రక్షణ: కౌలు రైతు చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తూ, వారికి గుర్తింపు కార్డులు జారీ చేసి రైతుబంధు/రైతుభరోసా వంటి అన్ని ప్రభుత్వ ప్రయోజనాలు కల్పించాలి. కదిలిన పేద వర్గాలు: మంత్రికి వినతిపత్రం సమర్పించిన వారిలో యూనియన్ ముఖ్య నేతలు జయమ్మ, సునీతమ్మ, అంజనమ్మ, భీమేశ్వరితో పాటు పెద్ద సంఖ్యలో కార్మిక, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు

## పేదల గుండెల్లో చిరస్మరణీయుడు వైఎస్సార్

- **వైఎస్సార్ జయంతి వేడుకలు: జననేతకు కప్పర భాను ప్రకాష్ రావు ఘన నివాళి**

**గజ్వేల్, జూలై 08 (వుదయం ప్రతినిధి)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గంలో ఆయనకు కాంగ్రెస్ శ్రేణులు ఘన నివాళులర్పించాయి. యువజన కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు, తీగుల్ మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కప్పర భాను ప్రకాష్ రావు మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమమే పరమావధిగా పాలన సాగించిన అరుదైన ప్రజానేత వైఎస్సార్ అని కొనియాడారు. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇళ్ల స్థలాలు వంటి విప్లవాత్మక పథకాలతో రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థులు.. ఇలా ప్రతి వర్గం అభ్యున్నతికి ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించి, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వైఎస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పదవులు మారినా, కాలం గడిచినా నిరుపేదల పక్షాన వైఎస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల మనసుల్లో సజీవంగానే ఉన్నాయని, ఆయన చూపిన బాటలోనే కాంగ్రెస్ శ్రేణులు ముందుకు సాగుతాయని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థాన డైరెక్టర్ నాయకం శ్రీను, సీనియర్ నాయకుడు వేణు, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, వార్డు సభ్యుడు బునారి రాజు, నాయకులు శ్రీనివాస్, అమర్ సింగ్, కిష్టయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు మనోజ్, చింటూ, భానుచారీ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ఆత్మగౌరవ ప్రతీక 'ఇందిరమ్మ ఇళ్లు'

- **గృహ నిర్మాణ రంగంలో సరికొత్త సంక్షేమ విప్లవం: మంత్రి పొంగులేటి**
- **ర్యాలంపాడు పునరావాస కాలనీలో అట్టహాసంగా గృహప్రవేశాలు**
- **తొలి విడతలో 26 కుటుంబాలకు నూతన గృహాల పంపిణీ**
- **62 మహిళా సంఘాలకు రూ. 5.74 కోట్ల 'ఇందిర మహిళా శక్తి' రుణాలు**

**గద్వాల, జూలై 08 (వుదయం బ్యూరో)**



నిరుపేదల సొంతింటి కలలను సాకారం చేస్తూ, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా ప్రభుత్వం చేపట్టిన 'ఇందిరమ్మ ఇళ్లు' రాష్ట్రంలో సరికొత్త సామాజిక విప్లవానికి నాంది పలికాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార-పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా సాగుతున్న ఈ పాలనలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి గృహ భద్రత కల్పించేంత వరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ఆయన ప్రకటించారు. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం ర్యాలంపాడు పునరావాస గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను బుధవారం ఆయన.. రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ఘనంగా ప్రారంభించారు. లబ్ధిదారులతో కలిసి పూజల్లో పాల్గొని, ప్రభుత్వ పక్షాన నూతన వస్త్రాలు, కానుకలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తొలి విడతగా 26 కుటుంబాలు అత్యంత వైభవంగా తమ నూతన గృహాల్లోకి అడుగుపెట్టాయి.

తొలి అడుగులోనే 4.5 లక్షల ఇళ్లు.. రూ. 5 లక్షల సాయం అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తం గా తొలి విడతలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. రైతాంగ సంక్షేమానికి పెద్దపీట వేస్తూ.. తడిసిన ధాన్యానికి సైతం మద్దతు ధర కల్పించి, వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేశామని గుర్తుచేశారు. ఇదే క్రమంలో గద్వాల నియోజకవర్గంలోని పలు మండలాల్లో నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

ప్రాజెక్టుల వెనుక నిర్వాసితుల త్యాగాలు: మంత్రి వాకిటి శ్రీహరి రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరి మాట్లా డుతూ.. ప్రాజెక్టుల పునాదుల వెనుక ముంపు గ్రామాల నిర్వాసితుల త్యాగాలు దాగి ఉన్నాయని, వారి త్యాగాల వల్లే నేడు లక్షలాది ఎకరాలు సస్యశ్యామలమవుతున్నాయని కొనియాడారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు అందిస్తామని, గుడిసెలు, పెంకుటిళ్లలో మగ్గుతున్న కుటుంబాలన్నింటికీ ఈ పథకం ద్వారా మహర్దశ పడుతుందని చెప్పారు.

మహిళా సాధికారతకు ఆర్థిక చేయూత ఈ ప్రగతి సభలో ఇంది రమ్మ ఇళ్ల లబ్ధిదారు లకు మంజూరు పత్రాలు పంపిణీ చేయడం తో పాటు, మహిళా సాధికారతకు అద్దం పడుతూ 62 స్వయం సహాయక సంఘా లకు రూ. 5.74 కోట్ల విలువైన 'ఇందిర మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ రుణాల చెక్కులను మంత్రులు అందజేశారు. ఈ మహత్తర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధి కారులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు మరియు వేలాదిగా తరలివచ్చిన జనసందోహం పాల్గొన్నారు.

# ఎమ్ ఎస్ అగర్వాల్ ఫౌండ్రీస్ విస్తరణను నిలిపివేయాలి

- **కంపెనీని మా ప్రాంతం నుంచి తొలగించాలి..**

**వుదయం న్యూస్ మెదక్ జులై 8...**



మెదక్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి.. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం రంగాయిపల్లి, చెట్ల గౌరారం గ్రామాల పరిధిలో ఉన్న ఎం/ఎస్ అగర్వాల్ ఫౌండ్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ విస్తరణను తక్షణమే నిలిపివేసి, ఆ కంపెనీని పూర్తిగా తమ ప్రాంతం నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు ,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కలెక్టర్ ప్రథిమా సింగ్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్‌రెడ్డి, పద్మా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ... ఎమ్ ఎస్ అగర్వాల్ స్టీల్ కంపెనీ ఏర్పాటైనప్పటి నుంచి రంగాయిపల్లి, చెట్ల గౌరారం గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కంపెనీ నుంచి వెలువడుతున్న గాలి, నీటి కాలుష్యం కారణంగా ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, చర్మ సమస్యలు, గుండె జబ్బులు, ఇతర అనారోగ్య సమస్యలు గ్రామాల్లో పెరుగుతున్నాయని పేర్కొన్నారు.కంపెనీని మా ప్రాంతం నుంచి తొలగించాలి.కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి.కంపెనీ విస్తరణకు సంబంధించి నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ (పబ్లిక్ హియరింగ్) పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధంగా జరిగిందని ఆరోపించారు. భారీ సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించడం వల్ల గ్రామస్థులు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయలేకపోయారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. భయాందోళనల మధ్య, పోలీసుల నిర్బంధం మధ్య, 144 సెక్షన్ల మధ్య ఫేక్ కార్డులను తయారుచేసి, ప్రైవేట్ వ్యక్తులకు డబ్బులు ఇచ్చి పిలిపించుకొని జరిగిన ప్రజాభిప్రాయ సేకరణను చెల్లుబాటు అయ్యేదిగా పరిగణించరాదని స్పష్టం చేశారు. అగర్వాల్ కంపెనీ భయానకమైన వాతావరణాన్ని రోజురోజుకు ఏర్పాటు చేస్తుందని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు, ఇప్పటికే కంపెనీ విస్తరణపై రెండుసార్లు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారని, ఆ రెండు సందర్భాల్లోనూ గ్రామస్థులందరూ ఏకగ్రీవంగా కంపెనీ విస్తరణను వ్యతిరేకిస్తూ, కంపెనీని మా ప్రాంతం నుండి తొలగించాలని ప్రజలు తమ అభ్యంతరాలను అధికారులకు తెలియజేశారని గుర్తు చేశారు. అయినప్పటికీ ప్రజల అభిప్రాయాన్ని పక్కనపెట్టి కంపెనీ విస్తరణకు అనుమతులు ఇవ్వడం తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం, రైతుల ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని కంపెనీ విస్తరణకు ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా తక్షణమే నిలిపివేయాలని, ఎంఎస్ అగర్వాల్ కంపెనీని పూర్తిగా ఆ ప్రాంతం నుంచి తొలగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఎమ్మెస్ అగర్వాల్ కంపెనీ జీఎస్టీ బిల్లులు లేకుండా కొనుగోలు అమ్మకాలు చేపడుతుందని తెలిపారు. గ్రామాలలోకి వచ్చి ప్రజల మధ్యలో అభిప్రాయాలను సేకరించాలని కోరారు. ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం గౌరవించకపోతే గ్రామస్థులతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున రాజీ రహదారుల దిబ్బందాలు,ఉద్యమాలు చేపడతామని, న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని, ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ వారి కూడా కంప్లైంట్ చేస్తామని, ఎన్జీటీ వారికి కూడా వినతి పత్రం ఇస్తామనీ తెలిపారు ప్రజలకు న్యాయం జరిగే వరకూ ప్రజల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులున్నారు

## మద్యం మత్తులో స్టీరింగ్ పడితే జరిమానాతో పాటు జైలు తప్పదు!

- **మద్యం సేవించి వాహనాలు నడిపిన 16 మందికి జరిమానా, ఒకరికి జైలు శిక్ష:**
- **ట్రాఫిక్ సీఐ ముత్యం రాజు**

**సిద్దిపేట, జూలై 08**
**(వుదయం బ్యూరో)**



సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్స్ లేని 37 కేసుల్లో వాహనదారులకు కోర్టు భారీ జరిమానా విధించింది. సిద్దిపేట ట్రాఫిక్ సీఐ చెట్టుక్రింది ముత్యం రాజు తెలిపిన వివరాల ప్రకారం.. గత కొన్ని రోజులుగా పట్టణంలో నిర్వహించిన తనిఖీల్లో 16 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ, 21 మంది డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పట్టుబడ్డారు.వీరిని సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు ముందు హాజరుపరచగా..న్యాయమూర్తి విచారణ జరిపి నిందితులకు మొత్తం రూ. 2,62,000 ల జరిమానా విధించారు. ఇందులో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన 15 మందికి రూ. 1,57,000 జరిమానా విధించగా, కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన ఎరబాటి శ్రీకాంత్ (30) అనే వ్యక్తికి రూ. 10 వేల జరిమానాతో పాటు 10 రోజుల జైలు శిక్ష విధించారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేని 21 మందికి రూ. 1,05,000 (ఒక్కొక్కరికి రూ. 5 వేలు) జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ముత్యం రాజు మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలకే కాకుండా రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని హెచ్చరించారు. కోర్టులు భారీ జరిమానాలు, జైలు శిక్షలు విధిస్తున్నందున వాహనదారులు తమ ప్రవర్తన మార్చుకోవాలని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని ఆయన సూచించారు. సిద్దిపేటలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, రూ. 2.62 లక్షల భారీ జరిమానా విధింపుతో పాటు ఒకరికి 10 రోజుల జైలు శిక్ష పడటం వాహనదారుల్లో గట్టి హెచ్చరికగా నిలిచింది.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకోవాలి: జిల్లా కలెక్టర్



కామారెడ్డి, జూలై 8 (వుదయం ప్రతినిధి):ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. బుధవారం గాంధారి మండలం గ్రామములలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. జిల్లాలో 45 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా 14 గ్రామములకు ప్రతికలొచ్చాయని, 19 గృహములు పూర్తి అయినట్లు చెప్పారు. త్వరగా ఇంటి నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకునే విధంగా ఇసుక, మొరం, ఇటుకలు వీలైనంత కోత లేకుండా లబ్ధిదారులకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పి.డి. విజయ్ పాల్ రెడ్డి, ఆర్డీవో ఎల్లారెడ్డి, ఎంపీడీవో, తహసీల్దార్, హౌసింగ్ డీఈఈ, ఏఈ, మండల స్థాయి అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# డిపిఆర్ఓ సంపత్ కుమార్ సేవలు అభినందనీయం

## టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో ఘన సన్మానం



వుదయం ప్రతినిధి, ఆసిఫాబాద్, జూలై 8:కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి (డిపిఆర్ఓ) సంపత్ కుమార్ జర్నలిస్టులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ అన్నారు. ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన జాతీయ సదస్సుకు ఆసిఫాబాద్ జిల్లా నుంచి ఎంపికై హాజరైన సంపత్ కుమార్‌ను బుధవారం జిల్లా కేంద్రంలోని డిపిఆర్ఓ కార్యాలయంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ మారుమూల వెనుకబడిన జిల్లా నుంచి కేంద్ర ఎన్నికల సంఘం జాతీయ సదస్సుకు హాజరు కావడం జిల్లాకు గర్వకారణమన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సంపత్ కుమార్ నిరంతరం కృషి చేస్తున్నారని, అర్హులైన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చొరవ చూపుతున్నారని ప్రశంసించారు. ప్రభుత్వం, పాలకులు, జర్నలిస్టుల మధ్య వారధిగా వ్యవహరిస్తూ సమాచారాన్ని వేగంగా అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు ప్రకాష్ గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎస్. వేణుగోపాల్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి దేవునూరి రమేష్, ప్రెస్ క్లబ్ కోశాధికారి శ్రీధర్, జిల్లా నాయకులు నగరారే తారు, సురేష్ చారి, రాధాకృష్ణ చారి, రాజు, జానకిరామ్, నితీష్, మోహన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధారి బేకరీ యూనిట్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి, జూలై 8 (వుదయం ప్రతినిధి):జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గాంధారి గ్రామంలోని చిమన్ చావలి మహిళా సంఘం సభ్యురాలు అస్మా బేగం నిర్వహిస్తున్న బేకరీ యూనిట్‌ను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా యూనిట్ నిర్వహణ, ఉత్పత్తి ప్రక్రియ, మార్కెటింగ్ విధానాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రభుత్వ పథకాల సహకారంతో స్వయం ఉపాధిలో విజయవంతంగా ముందుకు సాగుతున్న మహిళా పారిశ్రామికవేత్తను అభినందించారు. ఇతర మహిళలు కూడా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు.అస్మా బేగం బ్యాంకు రుణం ?3.00 లక్షలు, స్త్రీనిధి రుణం ?1.00 లక్ష, సీఈఎఫ్ (ఎస్వీ ఈపి) ద్వారా ?50,000 సహాయం పొందగా, మొత్తం ?4.50 లక్షల ఆర్థిక సహాయంతో బేకరీ వ్యాపారాన్ని ప్రారంభించారు. తనతో పాటుగా ఇంకా 4 సభ్యులకు జీవనోపాధి కల్పిస్తు వారికి నెలకు 60 వేల రూపాయలును వేతనం చెల్లిచటం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఈ యూనిట్ ద్వారా అన్ని ఖర్చులు పోను నెలకు సుమారు 60 నుండి 70 వేల వరకు లక్షల నికర లాభాన్ని ఆర్జిస్తున్నారు. స్థానికంగా ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తూ ఆదర్శ మహిళా పారిశ్రామికవేత్తగా నిలిచారు. జిల్లాలో మహిళా సంఘాల ద్వారా చేపడుతున్న స్వయం ఉపాధి కార్యక్రమాలు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతున్నాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్, ఆర్డీవో ప్రభాకర్, డీపీఎం సాయిలు, ఎంపీడీవో, తహసీల్దార్, ఏపీఎం, స్త్రీ నిధి ఆర్ఎం తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల ప్రగతి కోసం సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి

## అవగాహన సదస్సులో కలెక్టర్ ఇలా త్రిపాఠి





నిజామాబాద్, జూలై 08 : గ్రామాల సంపూర్ణ అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై సర్పంచ్ లు, గ్రామ సచివాలయ కార్యదర్శులకు బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. స్వచ్ఛ భారత్ మిషన్ అమలు, పన్ను వసూళ్లు, తడి, పొడి చెత్త, హానికారక, సానిటేషన్ వ్యర్థాల సేకరణ, వీబీ జీ రాంజీ అమలు తీరు, మౌలిక వసతులు, సదుపాయాల కల్పన, వాటర్ షెడ్ కార్యక్రమాల అమలు, లింకు రోడ్లు, సీ.సీ రోడ్ల నిర్మాణాలు, వీధి దీపాల నిర్వహణ, నిధుల వినియోగం, వన మహోత్సవం, తాగు నీటి సరఫరా పర్యవేక్షణ, పాఠశాలలు, అంగన్వాడీలు, ఆసుపత్రులు, ఇతర ప్రభుత్వ సంస్థల నిర్వహణ తీరుతెన్నుల పరిశీలన, పెన్షన్ల పంపిణీ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రజా సమస్యలను గుర్తిస్తూ, వాటి పరిష్కారం కోసం గ్రామ సర్పంచ్ లు, కార్యదర్శులు పరస్పర సమన్వయంతో స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, తద్వారా సంబంధిత అధికారులు, సిబ్బందితో నిర్దేశిత పద్ధతిలో సమస్యల పరిష్కారానికి కృషి చేయవచ్చని సూచించారు. ఏ గ్రామానికి ఏం అవసరం ఉంది అన్న వివరాలను ప్రభుత్వం తెలుసుకునేందుకు, తద్వారా అవసరమైన నిధులు, తగిన వనరులను సమకూర్చేందుకు గ్రామ పంచాయతీల సమగ్ర ప్రణాళిక దోహదపడుతుందని తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో పనులను గుర్తిస్తూ, 2026 -- 2029 కాల పరిమితితో కూడిన మూడు సంవత్సరాలకు సంబంధించి ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. స్థానికంగా అందుబాటులో ఉన్న వనరుల ద్వారా ఆదాయ మార్గాలను పెంపొందించుకోవాలని అన్నారు. అందరి సమన్వయంతో గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని హితవు పలికారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ, ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందని గుర్తు చేశారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఏవైనా లోటుపాట్లు ఉంటే అధికారుల దృష్టికి తెచ్చి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ, అందరి సమన్వయంతో గ్రామాల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. దేశంలోనే మరెక్కడా లేనివిధంగా తెలంగాణాలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, సమగ్ర ప్రణాళికలు రూపొందించుకుని, తదనుగుణంగా ముందుకు వెళ్తే పల్లెలన్ని సంపూర్ణ ప్రగతితో వికసిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలు, సర్పంచ్ లు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డి ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వనమహోత్సవం

**జప్తి జాన్కంపల్లిలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపు**
**ప్రతి ఇంటికి మొక్కల పంపిణీ చేసిన ఎక్సైజ్ శాఖ అధికారులు**
**నాటిన మొక్కలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత**

నాగిరెడ్డిపేట్,జూలై 8 (వుదయం):నాగిరెడ్డిపేట్ మండలంలోని జప్తి జాన్కంపల్లి గ్రామంలో ఎల్లారెడ్డి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేసి వాటిని నాటి పెంచాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వర్షిని పరమేశ్వర్, గ్రామ కార్యదర్శి శంకర్, ఎక్సైజ్ ఎస్సై జలీల్, గౌడ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేంద్రం నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి.

## ఎంపీ .గోడం. నగేష్.



ఆసిఫాబాద్ జూలై 8 (వుదయం ప్రతినిధి):కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నాగేష్ పేర్కొన్నారు. సిర్పూర్ నియోజకవర్గం లో బుధవారం సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ,ఎమ్మెల్సీ దండె విట్టల్ లతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేశారు. కాగజ్ నగర్ మున్సిపాలిటీలో లైబ్రరీ భవనం శంకుస్థాపన, కొత్త సార్సాల జిపి బిల్డింగ్ ప్రారంభించారు. పెంచికలపేట మండలంలో బొంబాయి గూడా, చేడువాయి ,దరోగా పల్లె జెపి బిల్డింగులు ప్రారంభించి సిసి రోడ్డు కల్వర్టులకు శంకుస్థాపన చేశారు. బెజ్జూరు మండలం పోతపల్లి, బారెగూడ, గ్రామాల్లో సీసీ రోడ్లను ప్రారంభించారు. రెబ్బెన గ్రామంలో గిరిజన రైతు రాములుకు సంబంధించిన సోలార్ పంపుసెట్లను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. సిర్పూర్ మండలం బెంగాలీ క్యాంపు, పేట్ మొహల్లా లో సిసి రోడ్డు ప్రారంభించారు. పెంచికలపేట పెద్దవాగుపై నిర్మిస్తున్న వంతెన పనులను పరిశీలించారు. అనంతరం ఆయా కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం కూలీలకు పని కల్పిస్తూనే మౌలిక సదుపాయాల లో భాగంగా సిసి రోడ్లు, మురికి కాలువలు, గ్రామపంచాయతీ, అంగన్వాడి ,మహిళా సంఘాల భవనాలు, మరుగుదొడ్లు లాంటి వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం 1500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు అనేక విధాలుగా లాభాలు చేకూర్చడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధు లు లేవని అప్పులు పుట్టడం లేదని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పలు సందర్భాల్లో మాట్లాడిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

తాము అభివృద్ధి చేస్తామని మాయ మాటలు చెప్పలేమని చెప్పిందే చేస్తామని చేసేదే చెప్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రానున్న రోజుల్లో గ్రామాల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే హరీష్ బాబు తో కలిసి అభివృద్ధి చేస్తామని అన్నారు. ఆయా గ్రామాల్లో డబ్బులు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హరిత, అడిషనల్ కలెక్టర్ యువరాజ్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల ,మున్సిపల్ కమిషనర్ తిరుపతి, డిఈ కృష్ణమూర్తి ,ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ,జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం ,సర్పంచులు తేలి సుశీల బాపు ,రామకృష్ణ, కృష్ణవేణి కృష్ణవేణి హరీష్, చౌదరి శ్రీనివాస్, పొట్టి ఉమా మహేష్ ,ఉపసర్పంచ్ లు గూడా రాకేష్ ,బిక్షపతి ,మాజీ మండల అధ్యక్షులు కోప్పుల శంకర్ ,కొండ్ర మనోహర్ గౌడ్ నాయకులు ధనుంజయ్, గణపురం నాగేష్, జాడి దిగంబర్, ఎలకరి సంజు, కనికుట్ల వెంకటేష్ ,వసిఖాన్, కోలా కృష్ణయ్య ,ఉమ్మర బాలకృష్ణ, శ్రావణ్ గౌడ్ ,సామల తిరుపతి తదితరులున్నారు.

# విద్యుత్ షాక్ తో కేబుల్ ఆపరేటర్ మృతి




జన్నారం,జూలై 8(వుదయం విలేఖరి)మండలంలోని రాంపూర్ - తిమ్మాపూర్ గ్రామాల వద్ద 11 ఖం విద్యుత్ షాక్ తగిలి కేబుల్ ఆపరేటర్ దుర్గం పోచయ్య(43)మృతి చెందాడని జన్నారం ఎన్ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు.ఎన్ఐ తెలిపిన వివరాల ప్రకారం...

రాంపూర్, తిమ్మాపూర్ గ్రామాల వద్ద డిష్ కేబుల్ వైర్ కింద పడింది. దాన్ని సరిచేయడానికి దండేపల్లి మండలంలోని నాగసముద్రం గ్రామానికి చెందిన దుర్గం పోచయ్య విద్యుత్ స్తంభం వద్ద కేబుల్ లాగుతుండగా దాని పక్కనే ఉన్న 11 ఖం లైన్‌కు తగిలింది.దీంతో పోచయ్యకు విద్యుత్ షాక్ తగిలింది.సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే అతన్ని వాహనంలో లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు.మృతుడు పోచయ్య కు భార్య పద్మ, కూతుర్లు అంజలి, అంజన, కుమారుడు రాజ్ కుమార్ ఉన్నారు.సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అసైన్డ్ భూమి రిజిస్ట్రేషన్లపై దర్యాప్తు చేయాలి

## - కలెక్టర్, ఎస్పీకి కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు



ఆదిలాబాద్, ఆదిలాబాద్ పట్టణ శివారులోని బట్టిసావర్గాం పరిధిలో గల సర్వే నంబర్ 72/3లో అసైన్డ్ భూములకు సంబంధించిన అక్రమ రిజిస్ట్రేషన్లపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు.

ఆదిలాబాద్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ఆత్మ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు కలెక్టర్, ఎస్పీలను కలిసి వినతిపత్రం అందజేశారు. సర్వే నంబర్ 72/3లోని అసైన్డ్ భూమిలో సుమారు రూ.5 కోట్ల విలువైన 11 ప్లాట్లను ఎమ్మెల్యే పాయల్ శంకర్ తన భార్య పేరుపై ఎన్వోసీ రద్దు చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించారని ఫిర్యాదులో ఆరోపించారు.

ఈ వ్యవహారానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను ఆధారాలుగా సమర్పించామని, ఈ నెల 7న ఓ ప్రముఖ దినపత్రికలో కూడా దీనిపై కథనం ప్రచురితమైందని తెలిపారు. అక్రమ రిజిస్ట్రేషన్లను వెంటనే రద్దు చేసి, పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని కోరారు.

అదేవిధంగా, ఇదే సర్వే నంబర్‌లో నూతన కలెక్టర్ భవన సముదాయానికి కేటాయించిన ప్రభుత్వ భూమిలో కూడా ఆక్రమణలు జరిగాయని ఆరోపిస్తూ, సంబంధిత స్థలాన్ని స్వాధీనం చేసుకుని చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ అంశాన్ని ముఖ్యమంత్రి, ఇన్‌చార్జి మంత్రి, రెవెన్యూ మంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తామని కంది శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. భూకబ్జాలపై చర్యలు తీసుకోకపోతే కలెక్టరేట్ ఎదుట భారీ స్థాయిలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

కలెక్టర్, ఎస్పీని కలిసిన వారిలో కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇజ్జగిరి సంజయ్, పట్టణ అధ్యక్షుడు ఖిజర్ పాషా, కౌన్సిలర్లు తుమ్మల అన్నపూర్ణ, మహబూబ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమే.ఎంపీడీఓ ఉమర్ షరీఫ్.



జన్నారం,జూలై 8 (వుదయం విలేకరి )ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు,పదవీ విరమణలు సహజమేనని ఎంపీడీవో ఉమర్ షరీఫ్ అన్నారు.బుధవారం రోజున జన్నారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఇటీవల పదవి విరమణ పొందిన హౌసింగ్ ఏఈ లియాకత్ అలీ,బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శులకు,కొత్తగా వచ్చిన హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్ కు,పంచాయతీ కార్యదర్శులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవో ఉమర్ షరీఫ్ మాట్లాడుతూ పదవి విరమణ పొందిన హౌసింగ్ ఏఈ లియాఖత్ అలీ ప్రతి అధికారితో సిబ్బందితో కలిసి మెలిసి ఉన్నారని ఆయన చేసిన సేవలను మరువలేమని అన్నారు.తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని కోరారు.అనంతరం పదవీ విరమణ పొందిన ఏ ఈ లియాకత్ అలీ మాట్లాడుతూ ఉద్యోగ సమయంలో తనకు ప్రతి ఒక్క అధికారి, ప్రజలు సహకరించారని,వారికి ఋణపడి ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో రవీందర్, ఎంపీఓ జలంధర్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బహిరంగ పోస్టర్ల ఆవిష్కరణ



జన్నారం,జూలై8 (వుదయం విలేకరి) గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 27 న ఉట్నూర్ లో నిర్వహించే భారీ బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్లను బుధవారం గ్రామీణ పేదల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు దారింగుల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న ఉట్నూర్ లో నిర్వహించే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.పేదల సమస్యల పరిష్కారానికే గ్రామీణ పేదల సంఘం పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నరసయ్య, కార్యదర్శి రాజమౌళి,జన్నారం పట్టణ కార్యదర్శి నాగరాజు,మండల మహిళా సభ్యురాలు సంధ్యారాణి,నాయకులు మల్లేష్ గౌడ్, మల్లేష్, మున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి సర్పంచులు, కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 8 (వుదయం ప్రతినిధి) గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) సమర్థవంతమైన రూపకల్పన, అమలు కోసం జిల్లాలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నియోజకవర్గాల వారీగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన తెలిపారు. జూలై 9న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొత్తగూడెం క్లబ్‌లో కొత్తగూడెం, ఇల్లందు, వైరా నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, కార్యదర్శులకు శిక్షణ ఇవ్వనున్నారు. అదే రోజు భద్రాచలంలోని వీరభద్ర ఫంక్షన్ హాల్‌లో భద్రాచలం, పినపాక నియోజకవర్గాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ నిర్వహించనున్నారు. జూలై 10న పట్వారిగూడెంలోని చలికాని ఆదమ్మ ఫంక్షన్ హాల్‌లో అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ శిక్షణలో గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక తయారీ, గ్రామ అవసరాల గుర్తింపు, అభివృద్ధి ప్రాధాన్యతల నిర్ణయం, కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన, ప్రభుత్వ మార్గదర్శకాల అమలుపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు డీఆర్‌డీఓ తెలిపారు. సంబంధిత నియోజకవర్గాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు నిర్ణీత తేదీ, సమయానికి తప్పనిసరిగా హాజరై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## భూసేకరణ సర్వే వేగవంతం చేయాలి: కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 8 (వుదయం ప్రతినిధి) సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ భూసేకరణ పనుల్లో ఎలాంటి జాప్యానికి తావివ్వకుండా సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం ములకలపల్లి మండలంలోని ములకలపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూసేకరణ సర్వే పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, మిగిలిన పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. ములకలపల్లి గ్రామ పరిధిలో మొత్తం 160 ఎకరాల్లో భూసేకరణ సర్వే చేపట్టాల్సి ఉండగా, ఇప్పటివరకు 22 ఎకరాల సర్వే పూర్తయిందని అధికారులు వివరించారు. మిగిలిన సర్వేను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
భూ సర్వే సందర్భంగా ప్రతి భూ యజమాని వివరాలతో పాటు బోర్లు, సాగులో ఉన్న పంటలు, ఆయిల్ పామ్ తోటలు, ఇతర శాశ్వత ఆస్తులను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి తహసీల్దార్ స్వాతి బిందు, ఇరిగేషన్ శాఖ అధికారులు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 50 ఏళ్లకే పింఛన్, 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి జిఎంపిఎస్ డిమాండ్

**ఎండకు ఎండి, వానకు తడిసే బతుకులకు భరోసా కావాలి**

**డా. రామ్మూర్తి యాదవ్ పిలుపు**

సూర్యాపేట జూలై 8; వుదయం ప్రతినిధి గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం (జిఎంపిఎస్) ఏర్పడి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అమరవీరుల యాదిలో రాష్ట్ర స్ఫూర్తి యాత్ర ఈ నెల 9, 10 తేదీలలో సూర్యాపేట జిల్లాలో జరుగుతుందని ప్రముఖ వైద్యులు డా. ఊర రామ్మూర్తి యాదవ్ తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్‌లో స్ఫూర్తి యాత్ర కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ యాత్రను గొర్రెల, మేకల పెంపకందారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో గొర్రెల, మేకల పెంపకందారుల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర జిఎంపిఎస్ కు ఉందన్నారు. సంఘం పోరాట ఫలితంగానే జీవో 559, జీవో 1016 లాంటి జీవోలను సాధించుకోగలిగామని చెప్పారు.
ఈ 30 ఏళ్ల ప్రస్థానంలో గొర్రెల కాపరుల హక్కుల కోసం పోరాడిన 8 మంది అమరవీరుల కుటుంబాలను పరామర్శించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వానికి డిమాండ్లు: గొర్రెల కాపరులకు 50 సంవత్సరాలకే పింఛన్ ఇవ్వాలని, ప్రమాదంలో చనిపోయిన గొర్రెల కాపరుల కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎండకు ఎండి, వానకు తడిసి పుట్టల్లో, గుట్టల్లో పడుకుంటూ ప్రమాదాలకు గురవుతున్న గొర్రెల కాపరుల బతుకులు ఘోరంగా ఉన్నాయన్నారు. మూగజీవాలకు మందల వద్దనే వైద్యం అందించాలని కోరారు. పాలకులు ఎందరో మారినా గొర్రెల, మేకల పెంపకందారుల బతుకులు మాత్రం మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి జిఎంపిఎస్ మాజీ జిల్లా నాయకుడు మట్టిపెల్లి సైదులు అధ్యక్షత వహించారు. జిఎంపిఎస్ మాజీ జిల్లా నాయకుడు వజ్జా వీరయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల రమేష్, యాదవ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు బయ్య మల్లికార్జున యాదవ్, టి ఎ ఎఫ్ ఆర్ ఎ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నె యాదగిరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు పులుసు సత్యం, జిఎంపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కంచుగట్ల శ్రీనివాస్, రజక సంఘం జిల్లా నాయకుడు కూసు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్‌కు ఘన సన్మానం.. అకడమిక్ లెవల్--14 ప్రొఫెసర్లకు అభినందనలు



చేవెళ్ల, జూలై 08 (వుదయం) చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రిన్సిపాల్ డా. చి. కాంచనలతతో పాటు కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (జాూూ) ద్వారా అకడమిక్ లెవల్--14 ప్రొఫెసర్లుగా గుర్తింపు పొందిన డా. చి. కాంచనలత, డా. ఎం. రమేష్‌బాబు, డా. ఎం.ఏ. మాలిక్‌లకు కళాశాల బృందం బుధవారం ఘన సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి బృందంలో సభ్యురాలిగా జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాల్లో నిర్వహించిన ఉన్నత విద్యా అధ్యయన పర్యటనలో పాల్గొని తిరిగి వచ్చిన ప్రిన్సిపాల్ డా. కాంచనలతకు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... జర్మనీ విద్యా వ్యవస్థలోని పరిశోధన సంస్కృతి, ప్రాజెక్టు ఆధారిత బోధన, పరిశ్రమ--విద్యాసంస్థల అనుసంధానం, డిజిటల్ విద్య వంటి ఉత్తమ విధానాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చేవెళ్లలో అమలు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కళాశాలను "విజన్--2030" లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రంలో ఆదర్శ ఉన్నత విద్యా సంస్థగా తీర్చిదిద్దేందుకు అధ్యాపకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, దాతలు, సమాజంలోని ప్రతి వర్గం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కళాశాల అభివృద్ధికి విశేష సేవలందించిన చేవెళ్లకు చెందిన సీనియర్ ప్రముఖులు శ్రీ గోపాలాచారి, శ్రీ బాల్‌రెడ్డిలను శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. కళాశాల మౌలిక వసతుల అభివృద్ధి, విద్యా పురోగతి, విద్యార్థుల సంక్షేమానికి వారు అందించిన సేవలను సభలో కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, ఆహ్వానితులు పాల్గొని సన్మానితులను అభినందించారు. విద్యా ప్రగతి, పరిశోధన, అంతర్జాతీయ అవగాహన, సమాజ భాగస్వామ్యానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## తెలంగాణ యాసంగి బియ్యం సేకరణ కోటాను పెంచాలి: కేంద్ర మంత్రులను కోరిన ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి



? రాష్ట్రంలో ఈ ఏడాది రికార్డు స్థాయిలో జరిగిన వరి ఉత్పత్తిని దృష్టిలో ఉంచుకుని, యాసంగి (రబీ) 2025--26 మార్కెటింగ్ సీజన్‌కు గాను కేంద్ర ప్రభుత్వం సేకరించే బియ్యం కోటాను పెంచాలని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ?బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో, కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది వానాకాలం, యాసంగి సీజన్లలో కలిపి రికార్డు స్థాయిలో దాదాపు 152 ఎల్‌ఎమ్‌టీల వరి ఉత్పత్తి అయిందని తెలిపారు. అయితే, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కేవలం 35 ఎల్‌ఎమ్‌టీల బియ్యం (దాదాపు 51.47 ఎల్‌ఎమ్‌టీల వరి) సేకరణకు మాత్రమే అనుమతించిందని, ఇది వాస్తవ దిగుబడి కంటే చాలా తక్కువగా ఉందని పేర్కొన్నారు.
?దీనివల్ల రాష్ట్రంలో నిల్వ స్థలాల కొరత, మిల్లింగ్ ఆలస్యం కావడం, రవాణా ఇబ్బందులు మరియు కార్మికుల సమస్యలు తలెత్తుతున్నాయని, ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఆర్థిక, నిర్వహణ భారం పడుతోందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.
?గడిచిన దశాబ్ద కాలంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కిసాన్ క్రెడిట్ కార్డ్స్, సాయిల్ హెల్త్ కార్డ్స్, డిజిటల్ అగ్రి స్టాక్ వంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశంలో రైతు సంక్షేమం ఎంతో బలోపేతమైందని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. అదే తరహాలో తెలంగాణ రైతుల ప్రయోజనాలను, వారి ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని, ఎఫ్‌సిఐ ద్వారా సేకరించే బియ్యం లక్ష్యాన్ని తక్షణమే పెంచాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని, కిషన్ రెడ్డి గారి సమక్షంలో కోరారు. ?ఈ వినతిపై కేంద్ర మంత్రులు సానుకూలంగా స్పందించారని, రైతాంగానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారని అంజిరెడ్డి తెలిపారు.

# డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

**పేదల గుండెల్లో శాశ్వత స్థానం: ఎస్సీసీఎల్ వైస్ చైర్మన్ కడమంచి ముత్తయ్య**

**.108 అంబులెన్స్ నుంచి జీఓ నెం.84 వరకు వైఎస్సార్ చేసిన సేవలు మరువలేనివి -- కడమంచి ముత్తయ్య**

**కాంగ్రెస్ ప్రభుత్వంతోనే బేడ బుడగ జంగాల జీవితాల్లో మార్పు సాధ్యం -- కడమంచి ముత్తయ్య వ్యాఖ్యలు**



శంకర్ పల్లి జులై 08 (వుదయం) డాక్టర్ వైఎస్సార్ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ ఎస్సీసీఎల్ వైస్ చైర్మన్ కడమంచి ముత్తయ్య భావోద్వేగంగా మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల కోసం అహర్నిశలు కష్టపడిన మహానేత అని కొనియాడారు. నేడు ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రజల పట్ల చూపిన సేవాభావం ప్రతి కుటుంబం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలించిన నాయకుడిగా వైఎస్సార్ పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యంగా 108 అంబులెన్స్ సేవలను ప్రస్తావించిన కడమంచి ముత్తయ్య, అత్యవసర పరిస్థితుల్లో ఒక్క ఫోన్ కాల్‌తో ప్రజల ఇంటి వద్దకే వైద్య సేవలు అందించిన గొప్ప వ్యవస్థను వైఎస్సార్ అందించారని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు లక్షలాది మంది ప్రాణాలను కాపాడిన ఈ సేవ ఇప్పటికీ విజయవంతంగా కొనసాగుతుండడం వైఎస్సార్ దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు ఇప్పటికీ ప్రజలకు ఉపయోగపడుతున్నాయంటే, వైఎస్సార్ ప్రజల హృదయాల్లో సజీవంగా ఉన్నట్టేనని వ్యాఖ్యానించారు. బేడ బుడగ జంగాల సంక్షేమం కోసం తీసుకొచ్చిన జీఓ నంబర్--84 ఎమ్మార్వో తమ వర్గానికి ఎంతో మేలు చేసిందని కడమంచి ముత్తయ్య తెలిపారు. ఆ నిర్ణయం వల్ల బేడ బుడగ జంగాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి బలమైన పునాది పడిందని చెప్పారు. ఆ వర్గ ప్రజల సమస్యలను గుర్తించి వారికి ప్రభుత్వ పరంగా గుర్తింపు, అవకాశాలు కల్పించేందుకు వైఎస్సార్ చేసిన కృషిని తాము ఎప్పటికీ మరచిపోలేమని స్పష్టం చేశారు. అలాంటి నాయకుడి సేవలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలు, బలహీన వర్గాలు, బేడ బుడగ జంగాల వంటి వెనుకబడిన వర్గాల జీవితాల్లో నిజమైన మార్పు వస్తుందని కడమంచి ముత్తయ్య విశ్వాసం వ్యక్తం చేశారు. వైఎస్సార్ చూపిన సంక్షేమ పాలనను కొనసాగించే శక్తి కాంగ్రెస్ పార్టీకే ఉందని పేర్కొన్నారు. ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసే నాయకత్వాన్ని ప్రజలు ఆదరించాలని పిలుపునిచ్చారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని కడమంచి ముత్తయ్య కోరారు.

## సర్ ప్రక్రియ విజయవంతానికి రాజకీయ పార్టీల సహకారం కీలకం: జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయడానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, బీఎల్‌ఏలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ కోరారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 15,16,253 మంది ఓటర్లు ఉండగా, 15,12,548 ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇప్పటికే 99.76 శాతం ఫారాల పంపిణీ పూర్తయిందని, మిగిలిన వాటిని కూడా త్వరలో పూర్తి చేసి వంద శాతం లక్ష్యాన్ని సాధిస్తామని చెప్పారు. ఇప్పటివరకు 33.58 శాతం ఫారాలు తిరిగి స్వీకరించామని, ఇంకా సుమారు 66 శాతం ఫారాలు సేకరించాల్సి ఉందన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించే చర్యలు చేపడుతున్నామని, ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రస్తుతం బీఎల్‌ఓలు సమర్థవంతంగా ఇంటింటికీ వెళ్లి విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. 2002 ఓటరు జాబితాకు సంబంధించిన వివరాలపై ఎన్నికల కమిషన్‌కు నివేదించినట్లు, ఆ జాబితాను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఇప్పటివరకు 88 శాతం మ్యాపింగ్ పూర్తయిందని, ప్రతి బీఎల్‌ఓ వద్ద సంబంధిత జాబితా అందుబాటులో ఉందన్నారు. మరణించిన వారి పేర్లను తొలగించడం, ఇతర ప్రాంతాలకు మారిన వారి ఓట్లను నమోదు చేయడం, డబుల్ ఓట్లను తొలగించడంలో ఓటర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు. గ్రామం లేదా పట్టణం ఏదైనా ఒకేచోట మాత్రమే ఓటు ఉండేలా నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ నెల 20వ తేదీలోగా సర్ ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ఇళ్లు తాళం వేసి ఉండటం, ఓటర్లు అందుబాటులో లేకపోవడం వల్ల ఫారాల సేకరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీల బీఎల్‌ఏలు బీఎల్‌ఓలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఒకే కుటుంబానికి చెందిన ఓట్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో నమోదై ఉంటే ఫారం-8 ద్వారా ఒకే పోలింగ్ కేంద్రానికి మార్చుకునే అవకాశం ఉందని వివరించారు.

## అపటోరియ పరిశ్రమ తీరుపై చర్యలు తీసుకోవాలి

**- కమిషనర్ కు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్ ఇంద్రసేన**



గడ్డపోతారే మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 10 13 లో గల అపిటోరియా ఫార్మా పరిశ్రమ యాజమాన్యం అక్రమంగా రహదారిపై పైప్లైన్ ఏర్పాటు చేసే ప్రమాదకర రసాయనాలను తరలించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ 15వ వార్డు కౌన్సిలర్ ఇంద్రసేన మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. బుధవారం ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ తాన్యాను కలిసి పరిశ్రమ తీరుపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. చట్ట విరుద్ధంగా ప్రజా రవాణాకు విఘాతం కలిగించే వ్యవహరిస్తున్న సంస్థ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదకర రసాయనాలను అనుమతులకు విరుద్ధంగా తరలించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజారోగ్యం భద్రతా వ్యవహారాల దృశ్య సంస్థ వ్యవహారంపై తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ను కోరారు.

## పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని , ట్రాన్పోర్ట్ డ్రైవర్లకు, కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్




దమ్మపేట జులై 8 (వుదయం ప్రతినిధి ): ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్ ఫెడరేషన్ (ూ×=ౌఖీ-జ×ుఖ) ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా బుదవారం ఆటో అడ్డ వద్ద ప్లే కార్డ్ తో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురులు ధరలు తగ్గుతున్న కేంద్ర ప్రభుత్వం దేశంలో ఇంధన ధరలను పెంచి వాహనరంగంపై సామాన్య ప్రజలపై అదనపు భారం మోపిందని విమర్శించారు . కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చేందుకు బిజెపి ప్రభుత్వం ఇలా ప్రజల జేబులు ఖాళి చేస్తుందని విమర్శించారు కేంద్ర ప్రభుత్వము మొన్నటికి మొన్న ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత పెట్రోల్ పై 3 రూపాయలు డీజిల్ పై 3 రూపాలు పెంచింది , అట్లాగే రెండు రోజుల క్రితం 90 పైసలు డీజిల్ ,పెట్రోల్ పెంచింది గ్యాస్ ధరను రూపాయి చేసింది , ఈరోజు పెట్రోల్ పై 80 పైసలు , డీజిల్ పై 80 పైసలు మళ్లీ నాలుగు రోజుల వ్యవధిలోనే పెంచింది అని ఆరోపించారు ఇలా 4 రూపాయలు పెట్రోల్ , డీజిల్ ధరలు పెంచడం మూలంగా ఈరోజు రవాణా రంగం ఆటో, ట్రాలీ , క్యాబ్ , డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు, కార్మికులు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులు ఆదాని అంబానీ కొరకు 4 లేబర్ కోడ్స్ ను అమలు చేసిందని , కార్మికుల పొట్ట కొడుతుందని విమర్శించారు వెంటనే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు . ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన ఫ్రీ బస్సు వల్ల వందమంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు కారు ట్రావెల్స్ , ఆటో, ట్రాక్టర్ , లారీ వాహనాలకు గిరాకి లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు అని ఈ తరుణంలో ములిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు చందనంగా ధరలు పెంచడం అన్యాయమని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణం అని ఆగ్రహం వ్యక్తం చేశారు . పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని , ఈ సందర్భంగా వారు ,కేంద్ర ప్రభుత్వాల ను డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సి ఐ టి యు మండల కన్వీనర్ మురహరి రఘు, రామకృష్ణ,విక్రమ్, కుటుంబరావు, ప్రసాద్,

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి డిఎంహెచ్వో డా. వెంకటరమణ

**జ్వరం 3 రోజులు ఉంటే పి హెచ్ సి కి వెళ్లాల్సిందే స్వీయ వైద్యం వద్దు: డిఎంహెచ్వో**

సూర్యాపేట జులై 8; వుదయం ప్రతినిధి వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటరమణ సూచించారు. జ్వరం, జలుబు, దగ్గు లేదా ఇతర అనారోగ్య లక్షణాలు 2 నుంచి 3 రోజుల పాటు కొనసాగితే వాటిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. తప్పనిసరిగా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పి హెచ్ సి) సందర్శించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. స్వీయ చికిత్సకు పాల్పడకుండా వైద్యుల సూచనల మేరకు చికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధులు తీవ్రం కాకుండా నివారించవచ్చని అన్నారు. నిల్వ నీరు వద్దు - దోమలకు అవకాశం ఇవ్వొద్దు సీజనల్ వ్యాధుల నివారణలో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని డిఎంహెచ్వో పేర్కొన్నారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండే పరిస్థితులను పూర్తిగా నివారించాలని సూచించారు. నిల్వ నీటిలోనే దోమలు వృద్ధి చెంది డెంగీ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఇళ్లలో ఉపయోగించకుండా ఉన్న పాత టైర్లు, పాత ఎయిర్ కూలర్లు, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, డబ్బాలు, బకెట్లు, ఇతర పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా తరచూ పరిశీలించి శుభ్రం చేయాలన్నారు. ఇంటి నీటి ట్యాంకులను కూడా క్రమం తప్పకుండా శుభ్రం చేయడంతో పాటు మూతలు వేసి ఉంచాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డిఎంహెచ్వో పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు, స్థానిక సంస్థలు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా అరికట్టవచ్చని అన్నారు.
జ్వరం, జలుబు, ఒళ్లునొప్పులు, తలనొప్పి లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి లేదా సమీప పి హెచ్ సి ను సంప్రదించి వైద్య సేవలు పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# .శంకర్‌పల్లిలో సోహం రోబోటిక్స్ వర్క్‌షాప్ విజయవంతం

**.95 మంది విద్యార్థులకు ప్రాక్టికల్ రోబోటిక్స్ శిక్షణ**
**.టెక్నాలజీ నైపుణ్యాల పెంపునకు సోహం చొరవ**



శంకర్‌పల్లి, జూలై 08 (వుదయం): సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్‌కు చెందిన రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ (=జూా)ూతీఅఝజవతీ సహకారంతో పీఎం శ్రీ టీజీఎంఎస్ శంకర్‌పల్లిలో ఒకరోజు ప్రాక్టికల్ రోబోటిక్స్ వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించింది. విద్యార్థుల్లో సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్‌పై ఆసక్తిని పెంపొందిస్తూ, ప్రాక్టికల్ లెర్నింగ్‌కు ప్రాధాన్యం కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో మొత్తం 95 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 44 మంది బాలికలు, 51 మంది బాలురు ఉన్నారు. రోబోటిక్స్, ఎలక్ట్రానిక్స్, సెన్సర్లు, మోటార్లు, సర్క్యూట్ బిల్డింగ్ వంటి అంశాలను ప్రత్యక్షంగా నేర్చుకున్న విద్యార్థులు రోబోటిక్ పరికరాలను ఉపయోగించడం, సర్క్యూట్లు రూపొందించడం, టెక్నాలజీ ద్వారా సమస్యలకు పరిష్కారాలు కనుగొనడం వంటి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, కొత్త విషయాలను నేర్చుకునే ఆసక్తి, జట్టుగా పనిచేసే నైపుణ్యం, సమస్యలను విశ్లేషించి పరిష్కరించే సామర్థ్యం మరింత పెరిగిందని నిర్వాహకులు తెలిపారు. గత ఐదేళ్లుగా సోహం =జూా తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఇలాంటి ప్రాక్టికల్ రోబోటిక్స్ వర్క్‌షాప్‌లను నిర్వహిస్తూ వేలాది మంది విద్యార్థులకు సాంకేతిక విద్యను అందిస్తోంది. వర్క్‌షాప్ ముగింపులో రోబోటిక్స్ క్లబ్ సభ్యులకు సర్టిఫికెట్లు, రోబోటిక్ ప్రాక్టీస్ కిట్లు, =జూా హ్యాండౌట్లు అందజేశారు. వీటి ద్వారా విద్యార్థులు వర్క్‌షాప్ అనంతరం కూడా సాధన కొనసాగిస్తూ కొత్త రోబోటిక్స్ ప్రాజెక్టులను రూపొందించే అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించినూతీఅఝజవతీ సంస్థకు సోహం =జూా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. అలాగే జిల్లా అధికారులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సపోర్ట్ స్టాఫ్, విద్యార్థులు, =జూా ట్రైనర్ల సేవలను అభినందించింది. సహదేవ్ కొమరగిరి స్థాపించిన సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఒక స్వచ్ఛంద సంస్థగా విద్యార్థుల్లో టెక్నాలజీ అవగాహన, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించే లక్ష్యంతో పనిచేస్తోంది. సోహం =జూా ఇప్పటికే తెలంగాణలోని 33 జిల్లాలకు తన సేవలను విస్తరించింది. అకాడమీ ఆధ్వర్యంలో సోహం లీడర్‌షిప్ ప్రోగ్రామ్ (ూజూా), సోహం యోగా, సోహం సుస్వర వంటి కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. విద్యా సంవత్సరం 2026--27లో ఇప్పటివరకు 16 కొత్త పాఠశాలల్లో 1,310 మంది, 205 పాఠశాలల్లో రీట్రైనింగ్ ద్వారా 8,921 మంది, నాలుగు కళాశాలల్లో 214 మంది విద్యార్థులకు శిక్షణ అందించారు. కేవలం 20 రోజుల్లోనే 200కు పైగా రీట్రైనింగ్ వర్క్‌షాప్‌లను పూర్తి చేయడం విశేషం. ఇప్పటివరకు మొత్తం 654 పాఠశాలల్లో 1,18,959 మంది విద్యార్థులకు రోబోటిక్స్ శిక్షణ అందించి ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతిక విద్యాభివృద్ధికి సోహం =జూా విశేష కృషి చేస్తోందని నిర్వాహకులు తెలిపారు.

# సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

**మోకిల గ్రామం నుంచి పలువురు కార్యకర్తలు పార్టీలో చేరిక**
**.కేసీఆర్ నాయకత్వంతోనే తెలంగాణకు అభివృద్ధి, సంక్షేమం సాధ్యం.. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సబితా ఇంద్రారెడ్డి పిలుపు**



శంకర్‌పల్లి జూలై 08 (వుదయం) బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, తెలంగాణ అభివృద్ధి లక్ష్యాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై శంకర్‌పల్లి మండలంలోని మోకిల గ్రామానికి చెందిన పలువురు యువకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో ఘనంగా చేరారు. ఈ సందర్భంగా సీనియర్ మహిళా నాయకురాలు డి. ధనలక్ష్మితో పాటు పలువురు కార్యకర్తలకు ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల సేవే లక్ష్యంగా పనిచేస్తూ గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని అన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, కార్మికులు వంటి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను విజయవంతంగా అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ఆ అభివృద్ధిని ప్రజలు ఇప్పటికీ గుర్తుంచుకున్నందున రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛందంగా ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆమె తెలిపారు. పార్టీ అధినేత కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రానికి శాశ్వత అభివృద్ధి, రైతు సంక్షేమం, సామాజిక న్యాయం సాధ్యమవుతాయని ప్రజలు విశ్వసిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలను తెలుసుకుని వారికి అండగా నిలవాలని, పార్టీ ఆశయాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లి బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ కోసం పోరాడిన పార్టీగా బీఆర్ఎస్‌పై తమకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణతో పాటు ప్రజల అభివృద్ధికి కృషి చేసే నాయకత్వం పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో పార్టీ విజయానికి అంకితభావంతో పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ కృష్ణ, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు నాయక్, సీనియర్ నాయకులు దేశమల్ల ఆంజనేయులు, లింగం ముదిరాజ్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, శ్రీకాంత్ గౌడ్, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎస్ఐఆర్ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**నిజమైన ఓటరుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్**



బీరంగూడ (వుదయం): కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించి, బోగస్ ఓట్లను తొలగిస్తూ అర్హులైన ప్రతి నిజమైన ఓటరుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ కోరారు.

బీరంగూడ డివిజన్ పరిధిలోని బ్రహ్మరాంబికా కాలనీ, లక్ష్మీసాయి మెడోస్, కృష్ణదేవరాయ కాలనీ, జయలక్ష్మి నగర్ తదితర ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ ఆఫీసర్లు (దీూాలు), బీఎల్ఏ--2 ప్రతినిధులు, ఓటర్లతో కలిసి ఓటరు నమోదు, ధృవీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదెల్లి రవీందర్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్ఏలు, బీఎల్‌వోలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు నమోదు ఫారాలను అందజేసి, వాటిని పూర్తిచేయించి నిర్ణీత గడువులోగా ఎన్నికల అధికారులకు అందేలా చూడాలని కోరారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా అర్హత లేని, బోగస్ ఓట్లు తొలగించబడటంతో పాటు అర్హులైన ప్రతి ఓటరికి ఓటు హక్కు కల్పించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెంచి, ప్రతి అర్హుడైన ఓటరు ఈ కార్యక్రమంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అమీన్‌పూర్ పట్టణ కన్వీనర్ ఆగరెడ్డి, బీజేపీ నాయకులు రమేష్, బీఎల్‌వోలు రాజ్యలక్ష్మి, శ్రీశైలం యాదవ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడికి రూ.1.20 కోట్ల సీఎస్ఆర్ చేయూత

**గుమ్మడిదల జెడ్పీ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం**
**నిర్మాణ పనులను పరిశీలించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**



గుమ్మడిదల, జూలై 8(వుదయం): గుమ్మడిదల జెడ్పీ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి సీఎస్ఆర్ నిధుల ద్వారా రూ. 1.20 కోట్లతో చేపట్టిన పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి చొరవతో మిత్రుడి ఎన్‌సీసీ సంస్థ నుంచి ఈ నిధులు సమీకరించగా, మొదటి విడతలో రూ. 80 లక్షలు, రెండో విడతలో రూ. 40 లక్షలు మంజూరయ్యాయి. గురువారం చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పాఠశాలను సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యా వాతావరణం కల్పించడమే లక్ష్యమని తెలిపారు. సీఎస్ఆర్ నిధులను సమీకరించి ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, సామాజిక సంక్షేమ రంగాల్లో సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన తెలిపారు. అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేయాలి

**100 శాతం రాయితీపై విత్తనాలు అందుబాటులో**

గుమ్మడిదల, జూలై 8 (వుదయం): పత్తి సాగులో అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు అధిక సాంద్రత పద్ధతి (ఎఖూా)ను అనుసరించాలని మండల వ్యవసాయ అధికారి సూచించారు. ఈ విధానంలో తక్కువ స్థలంలో ఎక్కువ మొక్కలు నాటి, తక్కువ పెట్టుబడితో సాధారణ సాగుతో పోలిస్తే 30 నుంచి 40 శాతం వరకు అధిక దిగుబడి పొందవచ్చని తెలిపారు. వర్షాధార, ఎర్ర నేలలు, చల్కా నేలలకు ఈ పద్ధతి అనుకూలమని పేర్కొన్నారు. వరుసల మధ్య 90 సెంటీమీటర్లు, మొక్కల మధ్య 15 నుంచి 20 సెంటీమీటర్ల దూరం పాటించాలని సూచించారు. కలుపు నివారణ, సమతుల్య ఎరువుల వినియోగం, మొక్కల ఎదుగుదల నియంత్రణ ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని వివరించారు. ఈ వానాకాలం--2026లో గుమ్మడిదల మండలంలో 4 ఎకరాలకు హెచ్‌డీపీఎస్, 8 ఎకరాలకు క్లోజ్డ్ స్పేసింగ్, 2 ఎకరాలకు ఐసీఎం పద్ధతిలో పత్తి విత్తనాలు 100 శాతం రాయితీపై అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల రైతులు పట్టా పాసుబుక్, ఆధార్ కార్డు జిరాక్స్‌తో మండల వ్యవసాయ కార్యాలయంలో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి (ూజుూ)ని సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

# బోదకాలు వ్యాధి నిర్మూలనకు రక్త నమూనాల సేకరణ

**వీరభద్ర నగర్‌లో 300 మంది నుంచి శాంపిళ్లు సేకరణ**



గుమ్మడిదల, జూలై 8 (వుదయం): జాతీయ బోదకాలు (ఫైలేరియా) వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని వీరభద్ర నగర్ కాలనీలో 20 సంవత్సరాలు పైబడిన 300 మంది నుంచి రక్త నమూనాలు సేకరించారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు జూలై 7వ తేదీ రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజామున 3 గంటల వరకు ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సేకరించిన రక్త నమూనాలను పరీక్షల నిమిత్తం సంగారెడ్డి ల్యాబ్‌కు పంపించారు. పరీక్షల్లో బోదకాలు వ్యాధికి సంబంధించిన క్రిమి ఉన్నట్లు నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులకు చికిత్స అందించనున్నట్లు వైద్య అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా గుమ్మడిదల వైద్యాధికారి డాక్టర్ ఎస్. మధుకర్ మాట్లాడుతూ, బోదకాలు వ్యాధి దోమ కాటు ద్వారా వ్యాపిస్తుందని, వ్యాధి లక్షణాలు కనిపించడానికి 5 నుంచి 7 సంవత్సరాలు పట్టే అవకాశం ఉందన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకుని వ్యాధి నిర్మూలన కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సురభి కుమార్ గౌడ్, ఎస్. జయపాల్ రెడ్డి, యోగా మాస్టర్ భిక్షపతి రెడ్డి, జిల్లా ఫైలేరియా విభాగం హెచ్ఈవో వీరేశం, ల్యాబ్ టెక్నీషియన్లు ప్రశాంత్ రెడ్డి, సరిత, శశి, ఉస్మాన్, ఉదయ్, అమరపాలి, హెల్త్ అసిస్టెంట్లు సుబ్రహ్మణ్యం, సాయి, హెచ్ఈవో శ్రీనివాస్, ఏఎన్ఎంలు స్వరూప, శాంతన, ఎస్తేర్, వసుంధర, మణెమ్మతో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి స్థానిక కౌన్సిలర్లు ఆరోగ్య సిబ్బందితో కలిసి రాత్రంతా సహకరించినట్లు అధికారులు తెలిపారు.

# వైఎస్సార్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



రామచంద్రపురం జులై 8 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి గారి జయంతి సందర్భంగా రామచంద్రపురం డివిజన్ మల్లికార్జున నగర్ కాలనీలో ఉన్న ఆయన విగ్రహానికి రామచంద్రపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి తెలుగు రాష్ట్రాల ప్రజల సంక్షేమం కోసం చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ప్రజా సేవా దృక్పథం చిరస్మరణీయమని పేర్కొంటూ ఘనంగా నివాళులర్పించారు.

# నిర్మాణ పనులను వేగవంతం చేయండి



పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు, రహదారి, పాఠశాల భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, గ్రామ రహదారి పనులు, పాఠశాల భవన నిర్మాణ పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు . ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. గ్రామంలోని రోడ్ల నిర్మాణం పనులను వేగవంతం చేసి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, పాఠశాల భవనం,పాఠశాలలో కమ్యూనిటీ సానిటరీ,నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గీతా రెడ్డి,హౌసింగ్,పంచాయతీ రాజ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**ఎస్ఎం పేట లబ్ధిదారునికి రూ.44 వేల చెక్కు పంపిణీ**



మునగాల, జూలై 08 (వుదయం): మునగాల మండలం ఎస్ఎం పేట గ్రామానికి చెందిన మేడ వెంకన్నకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) నుంచి మంజూరైన రూ.44 వేల విలువైన చెక్కును ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా కాసర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చెక్కు అందుకున్న లబ్ధిదారుడు మేడ వెంకన్న ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరుకు సహకరించిన ప్రజాప్రతినిధులు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు, 8వ వార్డు సభ్యుడు రాయల సాయికుమార్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మేడ నవీన్, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలపై 14న ఆందోళన




జిన్నారం జులై 8(వుదయం ప్రతినిధి) ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 14న నిర్వహించే ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు దత్తాత్రి కోరారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉపాధ్యాయులకు మెరుగైన వేతన సవరణ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సభ్యత్వ నమోదు రసీదులను ఉపాధ్యాయులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు సుధాకర్ పాల్గొన్నారు.

# జిన్నారంలో ఎస్ఐఆర్ పై అవగాహన



జిన్నారం జులై 8(వుదయం ప్రతినిధి) జిన్నారం మున్సిపల్ కార్యాలయంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఓటరు నమోదు, మార్పులు, సవరణలు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియపై ప్రజలకు, రాజకీయపక్షాల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఎన్యుమరేషన్ ఫారాన్ని ఎలా పూరించాలో కూలంకషంగా వివరించారు. ఫారంలో కచ్చితంగా వివరాలను అందించాలన్నారు. వివరాలు నమోదు చేసిన అనంతరం అవసరమైన ధ్రువపత్రాలు జత చేయాలన్నారు. దరఖాస్తు విధానాన్ని వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కాగా పూరించిన ఎన్యుమరేషన్ పత్రాలను ఓటర్లతో కలిసి రాజకీయ పక్షాల నాయకులు అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు బిఎల్వోలు, రాజకీయపక్షాల ప్రతినిధులు శ్రీధర్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ రమేష్ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ ఆశయాలే ప్రజాసేవకు మార్గదర్శకం --ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



రాయపర్తి జూలై 8 (వుదయం ప్రతినిధి): దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను పాలకుర్తి నియోజకవర్గంలో రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ రాయిని యాకన్న ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి విచ్చేసి మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వైఎస్సార్ జీవితమంతా పేదల సంక్షేమానికే అంకితమైందని పేర్కొన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుపేదల అభ్యున్నతే ఆయన లక్ష్యమని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి ,బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్ , మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్రావు,జక్కుల వెంకటరెడ్డి , మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, కొమ్ము రాజు, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దివంగత వీరేశలింగం చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన నాగుర్ల వెంకటేశ్వర్లు, పాలడుగుల పూర్ణచందర్.



వరంగల్ జిల్లా నర్సంపేట వుదయం ప్రతినిధి జులై 8. తెలంగాణ ది ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నర్సంపేట కోశాధికారి దోమకుంట్ల సురేష్ తండ్రి దోమకుంట్ల వీరేశలింగం ఇటీవల అనారోగ్యంతో పరమపదించారు. ఈ సందర్భంగా తెలంగాణ ది ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, నర్సంపేట అసోసియేషన్ ముఖ్య సలహాదారులు పాలడుగుల పూర్ణచందర్ లు వారి నివాసానికి వెళ్లి వీరేశలింగం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రామచంద్రారెడ్డి, రమేష్, ఉమ్మడి వరంగల్ జిల్లా కోశాధికారి నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు రాజేందర్ యాదవ్, నర్సంపేట అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి గాజుల రాము, అశోక్, శ్రవణ్ రెడ్డి తదితరులు పాల్గొని దివంగత వీరేశలింగంకు నివాళులర్పించారు.

# భూములపై రైతులకు ఉన్న నమ్మకాన్ని నిజం చేయడమే భూభారతి రి సర్వే.

**రైతుల భూములను ప్రభుత్వం గుంజుకుంటుందని అపోహాలు వద్దు.**

**కుటుంబ సమగ్ర సర్వే ఎంత ముఖ్యమో భూభారతి రి సర్వే అంతే ముఖ్యం.**

**తాహసిల్దార్ నంగునూరి రమేష్.**



ఖానాపురం, జూలై 8 (వుదయం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని రైతులకు ఉన్న భూములను రీ సర్వే చేసి రైతుకున్న భూమిని రైతు సమక్షంలోని ప్రభుత్వ అధికారులు గుర్తించి నమోదు చేయడమే భూభారతి రి సర్వే అని మండల తాహసిల్దార్ నంగునూరి రమేష్ మండల గ్రామ రైతులకు తెలిపారు. మండలంలో కొత్తూరు గ్రామంలోని భూముల రీ సర్వే అవగాహన సదస్సును గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్ జాటోత్ వినోద్ కుమార్ అధ్యక్షున ఏర్పాటు చేసి ముఖ్య అతిథులుగా తహసిల్దార్, భూభారతి రీ సర్వే ఏడీ శ్రీనివాస్ పాల్గొని గ్రామ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రైతుల అందరి భూములను పక్కాగా పకడ్బందీగా ఆయా రైతుల సమక్షంలోనే రైతుల భూములను భూభారతి కార్యక్రమంలో భాగంగా ఫ్రీగా సర్వే చేసి రైతులకు ఉన్న భూములను ప్రభుత్వ రికార్డులో నమోదు చేస్తున్నట్లు రైతులకు తెలుపుతూ, ప్రజలకు కుటుంబ సమగ్ర సర్వే ఎంత ముఖ్యమో భూభారతి ఫ్రీ సర్వే రైతులకు అంతే ముఖ్యమని రైతులకు తెలుపుతూ, రైతులు భూభారతి ఫ్రీ సర్వే పై అపోహాలు పెట్టుకోవద్దని అపోలో నమ్మవద్దని మండల గ్రామ రైతులకు తహసిల్దార్ తెలుపుతూ, ప్రభుత్వం రైతుల భూములు రిసర్వే చేయడంతో రైతుకు పట్టాదారికంటే ఎక్కువ ఉన్న భూమి లాక్ ఉంటుందనే అపోహాలు ఉండకూడదని రైతులకు తెలుపుతూ, రైతుకు ఎంత భూమి ఉంటే అంత ఆ రైతుకే చెందుతుంది తప్ప ప్రభుత్వానికి ఇంచు భూమి కూడా చెందని రైతులకు తెలుపుతూ ఇట్టి అవకాశాన్ని మండల రైతులందరూ ఉపయోగించుకోవాలని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆరె సంపత్ కుమార్, జిపిఓ అనిల్, సర్వేయర్ రజిత, కార్యదర్శి రంజిత్, వార్డు సభ్యులు గోవిందు స్వప్న, జాటోత్ రాధా, దుద్దు కళ్యాణి, లావుడియా రాధా రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



జయశంకర్ భూపాలపల్లి జులై 08(వుదయం జిల్లా ప్రతినిధి)విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, విద్యావ్యవస్థ బలోపేతానికి మరియు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కేజీబీవీ, మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల సంక్షేమ అధికారులు, ప్రిన్సిపాల్స్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వారిగా వసతి గృహాలలో సౌకర్యాలు కల్పన, మరమ్మతులు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులకు ప్రతి విషయంలో మనం బాధ్యత వహించాలని తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పన కోసం కాంట్రాక్టు పనులు తీసుకుని, గడువులోగా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న గుత్తేదారులకు కాంట్రాక్టర్లకు తక్షణమే నోటీసులు జారీ చేయాలని, స్పందించని వారిని నిబంధనల ప్రకారం బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని సూచించారు. వసతి గృహాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థుల సీట్లు ఖాళీగా ఉండకూడదని, అర్హులైన విద్యార్థులకు ఆయా సీట్లను కేటాయించి వంద శాతం భర్తీ చేయాలని స్పష్టం చేశారు. అలాగే అన్ని హాస్టళ్లలో ఉన్న సౌకర్యాలు, సిబ్బంది ఖాళీల వివరాలపై సమగ్ర నివేదికలు, ప్రతిపాదనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయుల మధ్య సమన్వయం ఉండాలని, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయొద్దని సూచించారు. అన్ని వసతి గృహాలు తనిఖీ చేయాలని సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని స్పష్టం చేశారు. ?సదుపాయాల్లో రాజీ పడొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. విద్యారుల సౌకర్యాలు కల్పనలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని డీఈఓను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, నాణ్యమైన విద్యాబోధన, మెరుగైన భోజన సదుపాయాల కల్పనలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత వార్డెన్లు, ప్రిన్సిపాల్స్‌పై ఉందన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని హెచ్చరించారు. మెనూ అమలు చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, విద్యా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, జిల్లా కో ఆర్డినేటర్లు, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాల్స్, హెడ్‌మాస్టర్లు, హాస్టల్ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడు వైఎస్



మహాదేవపూర్ జులై 08(వుదయం ప్రతినిధి) ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని గ్రంథాలయ సంస్థ భూపాలపల్లి జిల్లా చైర్మన్ కోట రాజబాబు,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కట్కం అశోక్ అన్నారు ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతిని బుధవారం మహాదేవ్‌పూర్‌లోని దుద్దిళ్ల శ్రీపాదరావు చౌక్ వద్ద సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కట్కం అశోక్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్కం అశోక్, మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే పరమావధిగా పాలన సాగించిన మహానేత డా. వైఎస్. రాజశేఖర్ రెడ్డి అన్నారు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, 104 వైద్య సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ గృహాలు, జలయజ్ఞం, రైతులకు ఉచిత విద్యుత్, పావలా వడ్డీ వంటి అనేక ప్రజాహిత పథకాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. వైఎస్ఆర్ చూపిన సంక్షేమ పాలన నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలిచిందని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాదేవ్‌పూర్ ఉపసర్పంచ్ శ్రీజ సంతోష్, బ్లాక్ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అస్రార్ ఖురేషీ, తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది

**మైనారిటీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



జయశంకర్ భూపాలపల్లి జులై 08(వుదయం జిల్లా ప్రతినిధి)రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి, ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబనకు పెద్దపీట వేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు తెలిపారు బుధవారం జిల్లా కేంద్రంలోని మంజూర్ నగర్ లోని తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో ఇందిరమ్మ మైనారిటీ మహిళ శక్తి పథకం కింద మైనారిటీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి లబ్ధిదారులకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా మహిళలు స్వయం ఉపాధి సాధించి, ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. మైనారిటీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ కుటుంబాలకు ఆర్థిక ఆసరాగా నిలవాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళ శక్తి పథకం కింద నియోజకవర్గం నుంచి 275 మంది దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కుట్టు మిషన్స్ అందచేస్తామన్నారు. నేడు 200 మందికి పంపిణీ చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా తోఫా ఇస్తున్నట్లు తెలిపారు. 50 మసీదులు నిర్మాణానికి ఒక్కొక్క మసీదుకు 30 వేలు చొప్పున మంజూరు చేసినట్లు తెలిపారు. మైనారిటీ గురుకులం అద్దె భవనంలో ఉండగా పాత జిల్లా కలెక్టర్ కార్యాలయానికి మార్చినట్లు తెలిపారు. 402 మంది మైనార్టీ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ?జిల్లాలోని అర్హులైన ప్రతి మైనారిటీ మహిళకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అందిస్తున్న ఈ కుట్టు మిషన్లు మహిళల నైపుణ్యానికి, స్వయం ఉపాధికి ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. లబ్ధిదారులు నైపుణ్యం పెంచుకుని తమ ఆర్థిక ఎదుగుదలకు ఒక సాధనంగా మల్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి డా కుమార స్వామి, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలి.

**వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద.**



వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి జులై 8.వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) నిర్వహిస్తున్న ఓటరు వివరాల నమోదు, ధ్రువీకరణ, ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యుమరేషన్ ఫారం అందేలా చర్యలు తీసుకోవాలని, ఇంట్లో లేని ఓటర్ల వివరాలను నమోదు చేసి వారికి మళ్లీ వెళ్లి ఫారాలు అందించాలని బీఎల్‌వోలకు ఆదేశించారు. ఓటర్లకు ఫారాలు నింపడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సూచనలు, సహాయం అందించాలని సూచించిన కలెక్టర్, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిష్పాక్షికంగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి సహకరించి అవసరమైన వివరాలు, పత్రాలను సమర్పించి ఓటరు జాబితాలో తమ వివరాలను సరిచూసుకోవాలని కోరారు. సందేహాలు ఉంటే సంబంధిత బీఎల్‌వో, బీఎల్‌వో సూపర్వైజర్ లేదా ఎన్నికల అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ తనిఖీలో వర్ధన్నపేట తహసీల్దార్ విజయసాగర్, సంబంధిత ఎన్నికల అధికారులు, బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# హోంగార్డు శ్రీనివాస్ మృతదేహానికి జిల్లా ఎస్పీ పూలమాల వేసి నివాళు



భూపాలపల్లి జులై 08(వుదయం విలేకరి) అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మరణించిన హోం గార్డు శ్రీనివాస్ మృతదేహానికి బుధవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబం ఎదుర్కొంటున్న ఈ క్లిష్ట సమయంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అదేవిధంగా, మృతుడి కుటుంబానికి పోలీస్ శాఖ తరఫున ఆర్థిక సహాయం అందజేశారు.




# ఉచిత వైద్య శిబిరం

**ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి**

వర్ధన్నపేట, జూలై 8 (వుదయం ప్రతినిధి): వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు కొనాపురంలో ల్యూమినిస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో, బాల వికాస్ సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ పాలకుర్తి సారంగపాణి మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరంలో వైద్యులు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన బాల వికాస్ సంస్థ ప్రతినిధులు, ల్యూమినిస్ హాస్పిటల్ వైద్య బృందాన్ని చైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డా. సంధ్యారాణి, డా. తేజస్విని, డా. సంకీర్తన, సిస్టర్ ప్రసన్న, భారతి, సంపత్ రెడ్డి, భిక్షపతి, బాల వికాస్ సంస్థ మేనేజర్ పిట్టల రాణి, కె. జ్యోతి, స్వాతి, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఈగ దామోదర్, నాయకులు నేతావత్ రాజేందర్, తిరుపెల్లి కుమారస్వామి, అనిమిరెడ్డి రాంచంద్రరెడ్డి, ఎల్లికట్టే నిఖిల్, బాల వికాస్ సంస్థ ప్రతినిధులు, వైద్య బృందం, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దివంగత మహానేత డాక్టర్.వైఎస్ఆర్ లకు ఘన నివాళులు.

**మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్.**



పర్వతగిరి, జులై 8 ( వుదయం ప్రతినిధి )పర్వతగిరి మండలంలో బుధవారం మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ తురుకల సోమరం గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతు రైతు సంక్షేమం, ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, 108 సేవల విస్తరణ , విద్యా ప్రోత్సాహం, సామాజిక న్యాయం వంటి రంగాల్లో డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి గారు తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. ప్రజలనే తన కుటుంబంగా భావించి, వారి సంక్షేమమే పరమావధిగా జీవితాంతం కృషి చేసిన మహోన్నత ప్రజానాయకుడిగా ఆయనను కొనియాడారు. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయాలు, ప్రజాసేవ పట్ల ఆయన అంకితభావం, మానవతా దృక్పథం నేటికీ కోట్లాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ భాస్కర్ నాయక్, మాజీ ఎంపీటీసీ మహ్మద్ అలీ, ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు చల్ల వెంకన్న, సీనియర్ నాయకులు ఎస్.కె అక్బర్ పాషా,సేవాలాల్ ట్రస్ట్ అధ్యక్షులు మూడు శ్రీనివాస్, వడ్లకొండ శ్రీనివాస్, మహేష్, సదానందం మరియు తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా అమ్మే వారిని తహసీల్దార్ ముందు బైండోవర్

**ఎస్సై సాంబమూర్తి**



మహాదేవపూర్ జులై 08(వుదయం ప్రతినిధి)గుడుంబా అమ్మే వారిని తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు మహాదేవపూర్ ఎస్సై సాంబమూర్తి తెలిపారు బుధవారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మహాదేవపూర్ మండలంలోని గుడుంబా అమ్మే వారిపై కేసు నమోదు చేసి తాసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేసినట్లు పేర్కొన్నారు మహారాష్ట్ర సిరోంచ తాలూకా, కొత్తపేట కు చెందిన సోన్నారి శంకర్, మహాదేవపూర్ కు చెందిన భూసనవేన సమ్మక్క, కొయ్యూరు మండలం అడవాలపల్లికు చెందిన అజ్మీర శ్రీకాంత్ గుడుంబా అమ్మే వ్యక్తులైన వీరిని మహాదేవపూర్ తహసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు వెల్లడించారు బైండోవర్ అయినా వ్యక్తి మళ్లీ గుడుంబా పెట్టి దొరికితే వారికి ఆరు నెలల జైలు శిక్ష లేదా రెండు లక్షలు లక్ష రూపాయలు జరిమానా ఉంటుందని తెలిపారు పోలీస్ శాఖ గుడుంబా తయారీపై కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తుందని ప్రజలందరూ ఇలాంటి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం అందించి, పోలీసులకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు.

# విద్యార్థినుల సురక్షిత భవిష్యత్తు కోసం షీ టీం మార్గనిర్దేశం



భూపాలపల్లి జులై 08(వుదయం విలేకరి)విద్యార్థినుల సురక్షిత భవిష్యత్తు కోసం షీ టీం మార్గనిర్దేశం చేస్తు విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు బుధవారం జిల్లా షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్ ఆధ్వర్యంలో, సిబ్బందితో కలిసి భూపాలపల్లి జిల్లాలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల (బాలికలు)లో విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం వారు విద్యార్థినులకు గుడ్ టచ్––బ్యాడ్ టచ్, మహిళల భద్రత, స్ట్రీట్ హరాస్మెంట్, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ నేరాల నివారణ, వ్యక్తిగత భద్రత వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్‌ను స్వీకరించరాదని, సోషల్ మీడియా ద్వారా వ్యక్తిగత సమాచారం, ఫోటోలు, ఓటీపీలు లేదా ఇతర గోప్యమైన వివరాలను ఎవరికీ పంచుకోవద్దని సూచించారు. విద్యార్థినులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్యపై పూర్తి దృష్టి సారించి, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రోత్సహించారు. పాఠశాల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు గమనించినా, మహిళలు లేదా బాలికల పట్ల ఎవరైనా అసభ్యంగా లేదా అనుచితంగా ప్రవర్తించినా వెంటనే షీ టీంను సంప్రదించాలని సూచించారు. షీ టీం మొబైల్ నంబర్ 8712658162కు ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచి నిందితులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్–100కు కాల్ చేయాలని, సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేసి ఆర్థిక నష్టాన్ని నివారించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది, పాఠశాల అధ్యాపకులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# మాధారం కాలనీలో రోడ్డు మరమ్మతు పనులు.




పరకాల జులై 8 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలోని మాధారం కాలనీ పోచమ్మగుడి ప్రధాన రహదారిపై నీరు నిల్వ ఉండటంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో స్థానిక 10వ వార్డు కౌన్సిలర్ లావణ్య రమేష్ చొరవతో రోడ్డు మరమ్మతు పనులు చేపట్టారు. పనులు కొనసాగుతున్నందున వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగిస్తూ జాగ్రత్తగా సహకరించాలని కోరారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



పెద్దపెల్లి, జూలై 8 (వుదయం కరస్పాండెంట్):రామగిరి మండలం సుందిల్ల గ్రామానికి చెందిన రుద్రబట్ల పురుషోత్తం శర్మ ఇటీవల మృతి చెందగా, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన పిట్టల మొండయ్య ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




భూపాలపల్లి జులై 08(వుదయం విలేకరి)ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా ఆయన సర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించారు. తమ కుటుంబ సభ్యులకు, బంధువులకు ఓటరు నమోదు ప్రక్రియపై సమాచారం అందించి, అందరికీ ఓటు హక్కు లభించేలా చొరవ చూపాలని సూచించారు. ఈ నెల 24వ తేదీ వరకు ఓటరు నమోదు, సవరణలకు అవకాశం ఉందని తెలిపారు.

?18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు మరియు మైనారిటీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న చల్మెడ



వేములవాడ, జూలై 8 ( వుదయం ప్రతినిధి): వేములవాడ పట్టణానికి చెందిన చెన్నమనేని రాంగోపాలరావు కుమారుడు రామకృష్ణారావు వివాహ వేడుక బుధవారం పట్టణంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డితో కలసి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో ఆయన వెంట నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, సీనియర్ నాయకులు గజానందరావు, కిషన్‌రావు, రాధాకిషన్‌రావు, గోస్కుల రవి, మ్యాకల ఎల్లయ్య, సత్యనారాయణరెడ్డి, పులి రాంబాబు, అంజద్ పాషా, ప్రేమ్ చారి, సందీప్, ఉమర్, అసద్, వకీల్, దేవరాజు, విక్కుర్తి సాయి, అల్లాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల నెరవేరుతోంది

## రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్





నిజాంసాగర్ జులై 8 (వుదయం ప్రతినిధి) : ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు పొంతింటి కలను సహకారం చేస్తూ సామాజిక భద్రత కల్పిస్తోందని జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ అన్నారు. నిజాంసాగర్ మండలంలోని బంజపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ గృహ లబ్ధిదారుడు కూర్మ సిద్ధి రాములు నూతనంగా నిర్మించుకున్న ఇంటి గృహప్రవేశ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ముఖ్య అతిథిగా హాజరై గృహప్రవేశాన్ని ప్రారంభించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేస్తూ సామాజిక భద్రత కల్పిస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా నిరంతరం అధికారులతో సమన్వయం చేస్తున్నారని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందే వరకు ప్రభుత్వం వెనుకడుగు వేయదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం నూతన గృహ యజమాని కూర్మ సిద్ధి రాములు కుటుంబ సభ్యులను డీసీసీ అధ్యక్షులు అభినందించి, కొత్త ఇంటిలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనీస్ పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాండ్ల రమేష్, పసుల రాములు, మౌలాజి, నెల్లి కృష్ణమూర్తి, అయిటీ రాజు,గ్రామ పెద్దలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్ర్రంలోని టూవీలర్ ఆటో డీ.

## టు వీలర్ వ్యక్తి కాల్ ప్యాచారు.





ఖానాపురం, జులై 8 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలోని ఆరో వార్డు సభ్యుడు వేములపల్లి వెంకటప్రసాదరావు, మాజీ సర్పంచ్ పరిచూరి సుబ్బారావు, పొనుగోటి పాపారావు ఇంటి మూలమలపు వద్ద టూ వీలర్ వాహనము ఆటో ఢీకొని టు వీలర్ వాహనదారుడు సతీష్ కాలు విరిగిపోగా ఆటో డ్రైవర్ అనిల్ కు స్వల్ప గాయాలు అయినట్లు ఇరువురి కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపారు. వెంటనే ఇరువురిని ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇట్టి విషయమే స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన కోడళ్ళ వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు గ్రామ సర్పంచ్ ని కోరుతున్నారు.

# రోళ్లకల్ గ్రామ యువకుడికి రాష్ట్రస్థాయి క్రీడల్లో కాంస్య పతకం






పర్వతగిరి , జులై 8 ( వుదయం ప్రతినిధి )హైదరాబాద్‌లోని మల్కాజిగిరిలో నిర్వహించిన 5వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలలో పర్వతగిరి మండలం రోళ్లకల్ గ్రామానికి చెందిన యువ క్రీడాకారుడు జనగం రాజా గౌడ్ ప్రతిభ చాటారు. రోళ్లకల్ గ్రామ మాజీ సర్పంచ్ జనగం సమ్మయ్య కుమారుడైన రాజా గౌడ్, తెలంగాణ స్పెషల్ పోలీస్ తరఫున రెస్లింగ్ ఫ్రీ స్టైల్ 98o కేటగిరిహో విభాగంలో పోటీ పడి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. రాష్ట్ర స్థాయి పోటీలలో పతకం సాధించడం ద్వారా తన గ్రామానికి, మండలానికి మంచి గుర్తింపు తీసుకువచ్చిన రాజా గౌడ్‌ను టీడబ్ల్యూజే ఎఫ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కరిమిళ్ల దుర్గారావు ,గ్రామ ప్రజలు, క్రీడాభిమానులు మరియు పలువురు ప్రముఖులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ విజయం యువతకు స్ఫూర్తిదాయకమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# తాడిచర్ల దంపతులకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్లు

- ఒకే కుటుంబంలో ఇద్దరు న్యాయ పరిశోధకులకు అత్యున్నత విద్యా గౌరవం
- వైవాహిక వివాదాలు – ఆదివాసీల హక్కులపై విశిష్ట పరిశోధనలకు గుర్తింపు





మల్హర్‌రావు, జూలై 8 (వుదయం ప్రతినిధి):జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలం తాడిచర్ల గ్రామానికి చెందిన దంపతులు పులిగంటి సురేష్ మరియు కుంజ రుక్మిణి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ (పీహెచ్‌డీ) పట్టాలు సాధించి గ్రామానికి అరుదైన గౌరవాన్ని తీసుకొచ్చారు. ఒకే కుటుంబానికి చెందిన భార్యాభర్తలు ఒకేసారి న్యాయశాస్త్రంలో డాక్టరేట్‌లు పొందడం విశేషంగా నిలిచింది. పులిగంటి సురేష్ "తెలంగాణ రాష్ట్రంలో వైవాహిక వివాదాల పరిష్కార స్థితి -- హైదరాబాద్ జిల్లాను ప్రత్యేక ప్రస్తావనగా తీసుకున్న అధ్యయనం" అనే అంశంపై న్యాయశాస్త్ర విభాగంలో పరిశోధన నిర్వహించారు. ఈ పరిశోధనను ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాయశాస్త్ర విభాగానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ బి. విజయలక్ష్మి పర్యవేక్షణలో విజయవంతంగా పూర్తి చేశారు. అదే విధంగా కుంజ రుక్మిణి "తెలంగాణ రాష్ట్ర ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కుల పరిరక్షణ -- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను ప్రత్యేక ప్రస్తావనగా తీసుకున్న అధ్యయనం" అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్‌కు అర్హత సాధించారు. ఆమె పరిశోధనను ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాయశాస్త్ర విభాగానికి చెందిన సహాయ ఆచార్యురాలు డాక్టర్ రాధికా యాదవ్ పర్యవేక్షించారు. సురేష్ తన పరిశోధనలో తెలంగాణలో వైవాహిక వివాదాల పరిష్కార వ్యవస్థ, కుటుంబ న్యాయస్థానాల పనితీరు, రాజీ పరిష్కార విధానాలు, హైదరాబాద్ జిల్లాలో వాటి అమలు తీరును విశ్లేషించగా, రుక్మిణి ఆదివాసీలకు రాజ్యాంగం, చట్టాల ద్వారా కల్పించిన హక్కులు, ఏజెన్సీ ప్రాంతాల్లో వాటి అమలు పరిస్థితులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివాసీల హక్కుల పరిరక్షణపై సమగ్ర అధ్యయనం చేశారు. ఈ రెండు పరిశోధనలు న్యాయరంగానికి, సమాజానికి ఉపయోగపడే విలువైన అధ్యయనాలుగా గుర్తింపు పొందాయి. ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం విడుదల చేసిన అధికారిక ప్రకటనలో ఈ ఇద్దరూ డాక్టరేట్ పట్టాలకు అర్హత సాధించినట్లు వెల్లడించింది.

తాడిచర్ల గ్రామానికి చెందిన భార్యాభర్తలు ఒకేసారి డాక్టరేట్ పట్టాలు సాధించడం గ్రామ చరిత్రలోనే ఒక అరుదైన ఘట్టంగా స్థానికులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, మేధావులు, న్యాయవాదులు, అధ్యాపకులు, ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, మిత్రులు దంపతులను ఘనంగా అభినందించారు. గ్రామీణ ప్రాంతం నుంచి ఉన్నత విద్యలో రాణిస్తూ న్యాయశాస్త్రంలో అత్యున్నత విద్యార్హత సాధించిన ఈ దంపతులు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని పలువురు కొనియాడారు. సమాజానికి ఉపయోగపడే న్యాయపరమైన అంశాలపై మరిన్ని పరిశోధనలు చేసి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.

# భారతీయ పేటెంట్ (ఉత్పత్తి మేదో సంపత్తి హక్కు)సాధించిన డాక్టర్ లింగారెడ్డి



జమ్మికుంట, జూలై 8 (వుదయం ప్రతినిధి): కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామ నివాసి అయిన డాక్టర్ కాటిపల్లి లింగారెడ్డికి భారత ప్రభుత్వ మేదో సంపత్తి హక్కుల విభాగం భారతీయ పేటెంట్ (ఉత్పత్తి మేదోసంపత్తి హక్కు) ను మంజూరు చేసింది. "స్మార్ట్ ఇన్వెంటరీ కంట్రోల్ డివైస్ ఫర్ స్మాల్ బిజినెస్ స్టాక్ అండ్ ఆర్డర్ ఫ్లో మేనేజ్‌మెంట్" అనే ఆవిష్కరణకు లింగారెడ్డి బృందానికి భారతీయ పేటెంట్ లభించింది. చిన్న వ్యాపార సంస్థలలో స్టాక్(సరుకు) నిర్వహణ,, ఇన్వెంటరీ (సరుకు నిల్వల)పర్యవేక్షణ మరియు ఆర్డర్ ప్రవాహాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ పరికరం రూపొందించబడింది. ఈ ఆవిష్కరణ ద్వారా మానవ తప్పిదాలు తగ్గడం, స్టాక్ కొరత లేదా అధిక నిల్వలను నివారించడం, వ్యాపార సామర్థ్యాన్ని పెంచడం సాధ్యమవుతుంది. ఇది రియల్–టైమ్ ఇన్వెంటరీ సమాచారాన్ని అందించడం ద్వారా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడుతుంది. ఈ సాంకేతిక ఆవిష్కరణ, రిటైల్ దుకాణాలు, టోకు వ్యాపారులు, మెడికల్ షాపులు, కిరాణా దుకాణాలు, గిడ్డంగులు మరియు ఇతర సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పేటెంట్ చిన్న వ్యాపారాల డిజిటల్ రూపాంతరానికి మరియు స్మార్ట్ వ్యాపార నిర్వహణకు తోడ్పడుతుంది. దీనివల్ల స్టాక్ కదలికలు, ఇన్వెంటరీ నవీకరణలు మరియు ఆర్డర్ ప్రాసెసింగ్‌కు సమర్థవంతమైన కార్యాచరణ విధానం రూపొందించబడింది... ఈ పేటెంట్ సాంకేతికత ఆధారిత వినూత్న పరిష్కారాల ద్వారా చిన్న వ్యాపారాల అభివృద్ధికి దోహదపడుతుంది ...ఈ పేటెంట్ అభివృద్ధిలో , ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్ ఫ్లోచార్ట్ రూపకల్పన మరియు అభివృద్ధి లో డాక్టర్ లింగారెడ్డి కీలక భూమికను నిర్వర్తించారు. డాక్టర్ లింగారెడ్డి ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుజరాబాద్ లో వాణిజ్య శాస్త్ర సహాయ ఆచార్యుడిగా విధులు నిర్వహిస్తున్నారు.... భారతీయ పేటెంట్ పొందిన లింగారెడ్డి ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా దేవి , సహచర అధ్యాపకులు, సిబ్బంది,కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

# కరీంనగర్లో ఘనంగా వృక్షారోపణ కార్యక్రమం



కరీంనగర్ జులై 08 (వుదయం ప్రతినిధి): కరీంనగర్‌లోని నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ ఉపప్రాంత కార్యాలయం ఆధ్వర్యంలో తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పురుషుల డిగ్రీ కళాశాలలో గణితశాస్త్రం, గణాంకశాస్త్ర విభాగం సహకారంతో వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ కుమార్, సీనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్ శ్రీ గోవర్ధన శ్రీనివాసరావు, 6వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ మేకల వెంకటేష్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. అనూష, విభాగాధిపతి డాక్టర్ ఎం. ఉదయ్ శంకర్, అధ్యాపకులు, ఎన్ఎస్ఓ అధికారులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కళాశాల ఆవరణలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# పాముకాటు బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆది



వేములవాడ, జూలై 08 టవుదయం ప్రతినిధిః : వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ 7వ వార్డు కౌన్సిలర్ ఎల శ్రీనివాస్ తండ్రి రాజయ్య ఇటీవల పాముకాటుతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రాజయ్య మృతిపట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన ఆయన, కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రభుత్వ విప్ వెంట మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూము మాధు, కో–ఆప్షన్ మెంబర్ దుర్గం విజయ్ పరశురాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, నాగుల విష్ణు, బొడ్డు లక్ష్మణ్, కాసరపు తిరుపతి,తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తేజవత్ రాంబాబు మృతి

### -ఘనంగా నివాళులు అర్పించిన నాయకులు



మంచిర్యాల/ రామకృష్ణాపూర్/జులై 08 (వుదయం ప్రతినిధి)రామకృష్ణాపూర్ పట్టణంలోని ఠాగూర్ నగర్ ఏరియాలో నివాసం ఉండే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఐఎన్టియుసి సీనియర్ నాయకులు తేజావత్ రాంబాబు అనారోగ్యంతో మృతి చెందారు. రాంబాబు మృతి పట్ల పార్టీ నాయకులు, యూనియన్ నేతలు, పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పలు యూనియన్ నేతలు, ప్రజా సంఘాల జెఏసి నాయకులు మృతదేహాన్ని సందర్శించి ఆయన పార్థీవదేహానికి ఘన నివాళులు అర్పించారు. రాంబాబు భౌతికకాయంపై యూనియన్ జెండాను కప్పి నివాళులు అర్పించారు. రాంబాబు రామకృష్ణాపూర్ పట్టణంలోని ప్రతీ ఒక్కరికి సుపరిచితుడే అని ఆయన మృతి పట్టణానికి, యూనియన్ కు,పార్టీకి, కార్మిక లోకానికి తీరని లోటని నాయకులు అన్నారు. యూనియన్ నాయకుడిగా కార్మికుల సంక్షేమం కొరకు, వారి అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేశారని గుర్తు చేశారు.రాంబాబు మృత దేహాన్ని కడసారి చూసేందుకు ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు సీతారామయ్య, సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ, సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు పల్లె రాజు, విద్యాసాగర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ప్రజా సంఘాల జెఏసి నాయకులు రామారావు, ఆకాష్, నారాయణ, దుధ్ రామ్, భీమ్, ప్రకాష్ సురేందర్, అజయ్ అశోక్, పలు యూనియన్ నాయకులు, పార్టీ నేతలు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థి శక్తి - పర్యావరణ శక్తి" నినాదంతో ఏబీవీపీ ఆధ్వర్యంలో బెజ్జూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటడం



బెజ్జూరు, జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ బెజ్జూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు బెజ్జూరు మండల కేంద్రంలో భారీగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా/మండల నాయకులు, కార్యకర్తలు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు. వేప, మర్రి, రావి, నిమ్మ, పొన్న వంటి పర్యావరణానికి మేలు చేసే మొక్కలను పాఠశాల ఆవరణ, బస్టాండ్, ప్రభుత్వ కార్యాలయాల వద్ద నాటారు. ఈ సందర్భంగా ఏబీవీపీ మండల ఇన్చార్జి విశ్వాత్ గౌడ్ మాట్లాడుతూ, "స్వామి వివేకానంద స్ఫూర్తితో ఏర్పడిన ఏబీవీపీ బుధవారం రోజు 78వ సంవత్సరంలోకి అడుగుపెడుతుంది. విద్యార్థి దినోత్సవం రోజున కేవలం వేడుకలు చేసుకోవడం కాదు, సమాజానికి ఏదైనా ఇవ్వాలనే ఉద్దేశంతో మొక్కలు నాటాం. ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటి, దానిని పెంచే బాధ్యత తీసుకోవాలి. పర్యావరణాన్ని కాపాడడమే దేశభక్తి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు కంబాల అనేవేష్ గర్లపల్లి చరణ్ మద్దూరి బన్నీకేశెట్టి కౌశిక్ తదేల ప్రవీణ్ రాచకొండ అంజన్న పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర 3వ పోలీస్ డ్యూటీ మీట్--2026 జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక

### పోలీస్ డ్యూటీ మీట్‌లు వృత్తి నైపుణ్యాలను మరింత మెరుగుపరుస్తాయి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,



నల్గొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి జూలై 08నల్లగొండ పట్టణ కేంద్రంలోతెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 3వ తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్--2026లో పాల్గొనేందుకు యాదాద్రి జోన్--ఎ పరిధిలోని నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల పోలీసు అధికారులకు, సిబ్బందికి జోనల్ స్థాయి ఎంపిక పోటీలను నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయం లో నిర్వహించడం జరిగింది.

ఈ పోటీల్లో శాస్త్రీయ దర్యాప్తు సహాయక పద్ధతులు, యాంటీ సబోటేజ్ చెక్, కంప్యూటర్ అవేర్‌నెస్,డాగ్ స్క్వాడ్,ఫోటో మరియు వీడియోగ్రాఫి తదితర విభాగాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది తమ ప్రతిభను, వృత్తి నైపుణ్యాలను ప్రదర్శించనున్నారు. ఎంపికైన అధికారులు, సిబ్బంది జోనల్ స్థాయి ట్రయల్స్‌లో పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఈ పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ, పోలీస్ డ్యూటీ మీట్‌లు పోలీసు సిబ్బంది వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచడానికి అత్యంత ఉపయోగపడే వేదికలని అన్నారు. శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులు, నేరాల విచారణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, పేలుడు పదార్థాల గుర్తింపు, భద్రతా తనిఖీలు, కంప్యూటర్ ఆధారిత పోలీసింగ్ వంటి అంశాల్లో సిబ్బందికి ప్రాయోగిక అనుభవాన్ని ఈ పోటీలు కల్పిస్తాయని పేర్కొన్నారు.

ఇలాంటి పోటీలు పోలీసు సిబ్బందిలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే సామర్థ్యం, సమస్యలను వేగంగా విశ్లేషించి పరిష్కరించే నైపుణ్యాలను పెంపొందిస్తాయని ఎస్పీ తెలిపారు. నిత్యం విధుల్లో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఈ పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు.

అంతేకాకుండా, రాష్ట్రంలోని వివిధ జిల్లాల పోలీసు సిబ్బందితో అనుభవాలను పంచుకోవడం దారా ఉత్తమ విధానాలను తెలుసుకునే అవకాశం లభిస్తుందని, ఆధునిక పోలీసింగ్‌లో అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థంగా వినియోగించుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. యాదాద్రి జోన్ నుంచి ఎంపికైన అధికారులు, సిబ్బంది అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలోనూ రాణించి మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. అన్ని విభాగాల్లో కఠినంగా సాధన చేసి అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, ఎస్బి డిఎస్పీ మల్లారెడ్డి, ఏ. ఆర్ డిఎస్పీ లు శ్రీనివాసులు, నరసింహ చారి, ఆర్. ఐలు సంతోష్,శ్రీను,హరిబాబు,నరసిం హ,సూరపు నాయుడు,పోలీస్ ప్రెసిడెంట్ జయరాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియ పక్కాగా పూర్తి చేయాలి

### రాజకీయ పార్టీలతో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశం





సూర్యాపేట జులై 8; వుదయం ప్రతినిధి"ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)" కార్యక్రమ పురోగతిని మరియు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను పక్కాగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పోలింగ్ శాతాన్ని పెంచడమే లక్ష్యంగా కొత్త కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ఒక పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటర్ల సంఖ్య 1200 దాటితే అక్కడ అదనంగా మరో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి 2 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఆయా ప్రాంతాల్లో కొత్త పోలింగ్ స్టేషన్ అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా పేర్ల సవరణ, ప్రదేశాల మార్పు, కొత్త కేంద్రాల ఏర్పాటు అనే మూడు అంశాలపై దృష్టి పెట్టినట్లు వివరించారు.

పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ ప్రక్రియకు సంబంధించి క్లియర్ కట్ షెడ్యూల్ ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. జులై 24న కొత్త కేంద్రాల ప్రతిపాదనలు పంపబడతాయని, రేద్ర ఎన్నికల సంఘం నుంచి అనుమతి లభించిన అనంతరం జులై 31న కొత్త కేంద్రాలతో కూడిన లి'డ్రాఫ్ట్ జాబితా'లిను విడుదల చేస్తామని తెలిపారు. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల సూచనలు, అభ్యంతరాలు పరిగణనలోకి తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. తహసీల్దార్, ఆర్డీవో స్థాయిల్లో జరిగే సమావేశాలకు మండల మరియు నియోజకవర్గ స్థాయి రాజకీయ పార్టీ ప్రతినిధులు హాజరై తమ సూచనలు,

అభ్యంతరాలు తెలపాలని కోరారు. రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో "ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ప్రేమ్ రాజ్, ఐ ఎన్ సి సి. హెచ్. రాజేశ్వరరావు, సిపిఐ(ఎం) కోట గోపి, బిజెపి బి.ఎస్. అజిత్, చల్లమల్ల నరసింహ, బిఆర్ఎస్ సత్యనారాయణ, కరుణాకర్ రెడ్డి, వైయస్సార్సీపిలిరమేష్‌లి, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ ఆశయ సాధనే మా లక్ష్యం: ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి




చండూరు ,జూలై 8 (వుదయం):ప్రజల సంక్షేమమే పరమావధిగా బతికిన మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కొనియాడారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ రాజకీయ గురువు, గుండెల్లో కొలువైన మహానేత వైఎస్సార్ అని భావోద్వేగానికి లోనయ్యారు. రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళలు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల మనసుల్లో ఆయనను చిరస్థాయిగా నిలిపాయని పేర్కొన్నారు. ఆరోగ్యం, విద్య, సాగునీరు, వ్యవసాయ రంగాల్లో వైఎస్సార్ తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర ప్రగతికి బాటలు వేశాయని రాజగోపాల్ రెడ్డి గుర్తుచేశారు. ఆయన తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు లక్షలాది మంది పేదల ప్రాణాలు కాపాడాయని, అలాగే ఫీజు రియంబర్స్మెంట్ పథకంతో ఎంతోమంది పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని, ఇంజనీర్లుగా మారి దేశ, విదేశాల్లో స్థిరపడ్డారని వివరించారు. ప్రజాసేవ పట్ల వైఎస్సార్‌కు ఉన్న అంకితభావం, అసాధారణ నాయకత్వ లక్షణాలు నేటి తరానికి ఆదర్శప్రాయమని స్పష్టం చేశారు. తాము వైఎస్ రాజశేఖరరెడ్డి వారసులుగా, ఆయన అభిమానులుగా ఆ మహానేత స్ఫూర్తితోనే నిరంతరం ప్రజాసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ముున్ముందు కూడా వీటిని కొనసాగిస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. వైఎస్సార్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, ప్రజా సంక్షేమం, సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.

# సత్తుపల్లిలో ఘనంగా ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



సత్తుపల్లి జులై 8 (వుదయం ప్రతినిధి )ఉమ్మడి రాష్ట్ర ముఖ్య మంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 77 వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ రిహన బేగం కమల్ పాషా,వైస్ చైర్మన్ బొంతు సుమలత , పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు,సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మహిళా, యూత్, నాయకులు పాల్గొన్నారు



# చేనేత కార్మికుల సంఘం నూతన కమిటీకి అభినందనలు

### రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

సూర్యాపేట జులై 8; వుదయం ప్రతినిధి చేనేత కార్మికుల పారిశ్రామిక సహకార సంఘానికి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అభినందనలు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్‌లో ఆయనను నూతన కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు గండూరి రమేష్, ఉపాధ్యక్షులు చిలివేరు నరసింహారావు, కార్యదర్శి భీమనపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి ముషం హరిప్రసాద్, డైరెక్టర్లు ముషం యాదమ్మ, విడం నీరజ, పెద్ది శ్రీనివాస్, యాలగందుల లక్ష్మయ్య, యాలగందుల సాయి నేత, కడారి బిక్షం, బాల్నె మల్లయ్య, యాలగందుల సుదర్శన్, దూలం నగేష్, ఎస్. రాములు తదితరులు పాల్గొన్నారు.

# గంగారం మండలంలో జిల్లా వ్యవసాయ అధికారి పర్యటన.

### యూరియా లభ్యతపై సమీక్ష,





గంగారం జూలై 08(వుదయం):గంగారం మండలంలోని పలు గ్రామాల్లో జిల్లా వ్యవసాయ అధికారి ( డి ఎ ఓ ) విజయ్ చంద్ర బుధవారం ఆకస్మిక పర్యటన చేపట్టారు. మండల పరిధిలోని చింతగూడెం, కోమట్లగూడెం, గంగారాం, కాటినగర్ గ్రామాలను సందర్శించిన క్షేత్రస్థాయిలో అందుతున్న వ్యవసాయ సేవలను పరిశీలించారు.

?ఈ పర్యటనలో భాగంగా ముఖ్యంగా యూరియా బుకింగ్ యాప్ పనితీరును, రైతుల బుకింగ్‌ల ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం స్థానిక రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

?ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.

?యూరియా బుకింగ్ యాప్ మండలంలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులందరూ యాప్ ద్వారానే తమకు కావలసిన యూరియాను బుక్ చేసుకోవాలని సూచించారు.

?నిల్వల పరిశీలన మండలంలోని ఏ ఆర్ ఎస్ కె, హక , పిఎసిఎస్ సెంటర్లను సందర్శించి, అక్కడ ఉన్న యూరియా నిల్వల లభ్యతను, పంపిణీ రికార్డులను నిశితంగా పరిశీలించారు. ఎక్కడా రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

?ఆధునిక వ్యవసాయం, పంట మార్పిడి,సాంప్రదాయ పద్ధతులకు స్వస్తి చెప్పి పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని రైతులకు పిలుపునిచ్చారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు ఇచ్చే పామాయిల్ తోటల సాగు, కూరగాయల పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలన్నారు. అలాగే నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను ఈ సందర్భంగా ఆయన రైతులకు వివరించారు.

?ఈ క్షేత్రస్థాయి పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారితో పాటు స్థానిక మండల వ్యవసాయ అధికారి వేణు యాదవ్( ఎం ఏ ఓ ), వ్యవసాయ విస్తరణ అధికారులు ( ఏ ఈ ఓ లు ) మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించాల్సింది మీడియానే

- సోషల్ మీడియా హద్దులు దాటితే సమాజానికి తీవ్ర ప్రమాదం
- బాధ్యతాయుతమైన జర్నలిజమే ప్రజాస్వామ్యానికి బలమైన పునాది
- భద్రాచలంలో ఐజేయూ సదస్సులో ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి



భద్రాచలం వుదయం :ప్రజల సమస్యలు, ఆకాంక్షలు, అభిప్రాయాలు, మనోభావాలను నిష్పక్షపాతంగా సమాజం ముందుకు తీసుకురావడం మీడియా ప్రధాన బాధ్యత అని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా నాలుగో స్థంభంగా కీలక పాత్ర పోషిస్తోందని, వాస్తవాలను ప్రజలకు చేరవేయడంతో పాటు అధికార వ్యవస్థను ప్రశ్నించే ధైర్యం కూడా మీడియాకు ఉండాలని ఆయన అన్నారు. చట్టపరమైన నియంత్రణలు లేని సోషల్ మీడియా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అది వ్యక్తులకే కాకుండా సమాజానికే ప్రమాదకరంగా మారుతుందని హెచ్చరించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే--ఐజేయూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భద్రాచలంలో "సమాజంపై సోషల్ మీడియా ప్రభావం" అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాం నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, మేధావులు, యువ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాల్లో సమాచార రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని, ఒకప్పుడు పత్రికలు, రేడియో, టెలివిజన్ మాత్రమే సమాచార వనరులుగా ఉండగా, ప్రస్తుతం ప్రతి వ్యక్తి చేతిలో ఉన్న మొబైల్ ఫోన్ ఒక మీడియా వేదికగా మారిపోయిందన్నారు. అయితే సమాచారాన్ని అందించే స్వేచ్ఛ ఎంత ముఖ్యమో, ఆ స్వేచ్ఛను బాధ్యతతో వినియోగించడం అంతకంటే ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు చట్టాలు, నైతిక విలువలు, సంపాదకీయ ప్రమాణాల పరిధిలో పనిచేస్తాయని, ప్రతి వార్త ప్రచురణకు ముందు వాస్తవ నిర్ధారణ, సంపాదకీయ పరిశీలన వంటి ప్రక్రియలు ఉంటాయని చెప్పారు. కానీ సోషల్ మీడియాలో అలాంటి వ్యవస్థ లేకపోవడం వల్ల అసత్య ప్రచారం, దుష్ప్రచారం, వ్యక్తిత్వ హననం, విద్వేషపూరిత వ్యాఖ్యలు వేగంగా వ్యాపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో మీడియా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలని, ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం కూడా మీడియా బాధ్యతేనని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని పొందిన మీడియా మాత్రమే దీర్ఘకాలం నిలబడగలదని పేర్కొన్నారు. డిజిటల్ యుగంలో ఇంటర్నెట్ వినియోగం రోజురోజుకూ పెరుగుతోందని, ముఖ్యంగా యువత సామాజిక మాధ్యమాలపై ఎక్కువ సమయం గడుపుతున్నారని చెప్పారు. సమాచారం సేకరించడమే కాకుండా విద్య, ఉపాధి, వ్యాపారం, అత్యవసర సేవలు, ప్రజా అవగాహన కార్యక్రమాల్లో కూడా డిజిటల్ మీడియా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. అయితే అదే వేదికను కొందరు వ్యక్తిగత కక్షలు తీర్చుకోవడానికి, అసత్య ప్రచారానికి, సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టడానికి ఉపయోగించడం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి సమాచారాన్ని ప్రజలు గుడ్డిగా నమ్మకుండా, వాస్తవాలను పరిశీలించి మాత్రమే స్పందించాలని సూచించారు. తప్పుడు సమాచారం ఒక్కసారి వైరల్ అయితే దాన్ని సరిదిద్దడం చాలా కష్టమని, అందువల్ల ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. పత్రికల స్థానాన్ని ఎలక్ట్రానిక్ మీడియా ఆక్రమించిన తర్వాత కూడా విశ్వసనీయ సమాచారానికి ప్రింట్ మీడియాపై ప్రజల్లో నమ్మకం కొనసాగుతోందని తెలిపారు. యూరప్‌లో కొన్ని ప్రాంతాల్లో పత్రికల మనుగడకు సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ, భారతదేశంలో ప్రాంతీయ భాషా పత్రికలకు ఇప్పటికీ ప్రత్యేక స్థానం ఉందన్నారు. అయితే మీడియా సంస్థలు కూడా కాలానుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకొని డిజిటల్ రంగంలో మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. విలువలతో కూడిన జర్నలిజం సమాజానికి దిక్సూచిలా పనిచేస్తుందని, నిజాయితీ, నిష్పక్షపాత ధోరణి, ప్రజా ప్రయోజనమే ప్రతి జర్నలిస్ట లక్ష్యంగా ఉండాలని సూచించారు. వేగం కంటే వాస్తవం ముఖ్యమని, సంచలన వార్తల కంటే విశ్వసనీయ వార్తలే సమాజాన్ని ముందుకు నడిపిస్తాయని పేర్కొన్నారు.

ఈ సదస్సులో ఐజేయూ జాతీయ ప్రధాన కార్యదర్శి సోమసుందర్, ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, పట్టణ ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్, ఐజేయూ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు బీవీ రమణారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు వేణు, జిల్లా అధ్యక్షుడు జేవీ రత్నం, జిల్లా కార్యదర్శి జునుమాల రమేష్, కోశాధికారి చీమకుర్తి శ్రీనివాసరావు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు ఆర్. నవీన్, కార్యదర్శి నాగేంద్ర, కోశాధికారి రాజేష్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా పలువురు జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు, మేధావులు, సామాజిక కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సదస్సు అనంతరం జర్నలిస్టులు డిజిటల్ మీడియా భవిష్యత్తు, మీడియా నైతిక విలువలు, ఫేక్ న్యూస్ నియంత్రణ, బాధ్యతాయుత జర్నలిజం, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే వార్తా ప్రమాణాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. సమాజ హితం కోసం సంప్రదాయ మీడియా, డిజిటల్ మీడియా పరస్పర సహకారంతో పనిచేయాల్సిన అవసరాన్ని పలువురు వక్తలు ఈ సందర్భంగా నొక్కిచెప్పారు.

# కరెంట్ కష్టాలు.. అధికారుల నిర్లక్ష్యాలు!

### చండూరు మున్సిపాలిటీలో అనాధికారిక విద్యుత్ కోతలు




చండూరు, జూలై 08 (వుదయం): మున్సిపాలిటీ పరిధిలో గత వారం రోజులుగా ముందస్తు సమాచారం లేకుండా విధిస్తున్న అనాధికారిక విద్యుత్ కోతలతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా పదే పదే కరెంట్ కట్ అవుతుండటంతో ఉక్కపోతకు చిన్నారులు, వృద్ధులు అల్లాడిపోతున్నారు. కరెంట్ లేక చిన్న తరహా పరిశ్రమలు, జిరాక్స్ సెంటర్లు, వెల్డింగ్ దుకాణాలు మూతపడి చిరు వ్యాపారులు, కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. సమస్యపై స్థానికులు సబ్‌స్టేషన్‌కు ఫోన్ చేస్తే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారని, మరికొందరు ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసుకుంటున్నారని పట్టణ ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ కోతలను అరికట్టాలని, నిర్లక్ష్యపు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.